Regd. No. H. NL. 18
సంపుటి: 56
సంచిక: 37

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకులు : నెల్లూరు శ్రీరామమూర్తి

13-9-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

కృష్ణాపట్నం రేవు కలకలంతో జిల్లాఅంతా సంబరపడుతుంటే

నాయకులే నిద్రపోతున్నారు!

కృష్ణాపట్నం రేవులో ఎరువులు దిగుమతి కార్యక్రమం నిరాటంకంగా, నిర్విఘ్నంగా జరిగిపోతూంది; ప్రొద్దు పొడిచిన దగ్గరనుంచి, ప్రొద్దుగ్రుంకేవరకు లారీలు పడవలు కండ్లేటిలో నిర్విరామంగా తిరుగుతున్నాయి. కూలీల సంఖ్యకూడా బాగా పెరిగింది, వచ్చిపోయే లారీలకు లెక్కలేదు. కృష్ణాపట్నం కళకళలాడుతూంది; కలకలంగావుంది.

వడ్డునేకాదు - అక్కడ సుదూరంగా, సముద్రంలోనేవున్న ఓడ సిబ్బందికూడా ఎంతో సంతోషంతోవున్నారు. మొన్న ఆదివారం ఓడచూడడానికి వెళ్ళినపత్రికా విలేఖరుల బృందాన్ని వారెంతఆదరంగా ఆప్యాయంగా పలకరించారో చెప్పలేము. నెల్లూరీయులు బహుగొప్పవారని. వారి ఆతిథ్యం అమోఘమని పొగిడారు ఓడకెప్టెన్ శ్రీ ఆంటోనియో.

కృష్ణాపట్నం రేవుకూడా అదేరీతిలో ప్రశంసించారాయన. రేవుగా అభివృద్ధి చేయడానికి ఇది ఎంతో తగివుందని అయనంటాడు '24 సంవత్సరాల తర్వాత ఇక్కడ లంగరేసిన ఓడ నాదికావడం నాకెంతో గర్వం కల్గిస్తూంది; ఒక చారిత్రక ఘటనలో నేను పాల్గొంటున్నాను; ఈ రేవు అభివృద్ధి చెందితే, నాపేరు, నా ఓడపేరు ఎంతోకాలం మీకు గుర్తుండిపోతాయి; అదేనాకు అపరిమిత సంతసాన్ని కల్గిస్తూంది- అన్నాడు ఆంటోనియో.

ఈ "రియలూనా" ఓడ ఇప్పుడు ఒడ్డుకు మూడుకిలోమీటర్ల దూరంలో వుంది, మొదట లంగరేసింది నాలుగున్నర కిలోమీటర్ల దూరాన; క్రమక్రమంగా జరుపుకుంటూ ముందుకువచ్చారు.

ఈ ఓడేకాదు, అక్కడినుంచి సరకులు దిగడం, పడవల కెక్కించడం వంటి కార్యక్రమాలుకూడా నయనానందకరంగా వున్నాయి, దాదాపు ఒకటిన్నర ఫర్లాంగు దూరం వుంటుంది ఓడపొడుగు. అంతా మంచి కుంకుమరంగు ఎరుపులో వుంది;పైభాగంతెలుపు. సిబ్బందిగదులు, ఆఫీసురూములు అన్నీ సెంట్రల్ ఎయిర్ కండిషన్ చేసివున్నాయి. లోపలికడుగు పెడితే; ఫైవ్‌స్టార్ హోటల్‌వలె వుంది. ఓడలో ఈ భాగం పాతిక మాత్రమే. ఇందులోనే పడవనడిపేయంత్రాలుకూడా వున్నాయి. అంత భారీనౌకను, మామూలు కార్లకుండేసైజు స్టీరింగే వుంది;

మిగిలిన ముప్పాతికభాగం ఎరువులే; లక్తైన కందకాలవలె మూడు విశాలమైన గదులున్నాయి; ఒక్కొక్కటి ఒక చిన్న ఊరంత సైజులో వున్నాయవి. వాటిలో యూరియాను నిండిగా పోసివున్నారు. కూలీలు దాన్ని బస్తాల కెక్కించితే, ఓడపైనేవున్న పెద్ద క్రేను ఒక్కసారి పాతికబస్తాలను ఎత్తి ఓడ క్రింద నిలబడిన చిన్న పడవలపైకి విసిరేస్తూంది. ఈ పనంతా నిమిషాల్లోనే;

జిల్లా మంత్రికి తీరికలేదు! స్వగ్రామస్తుడైన శాసనసభ్యుడు అయిపులేడు!

150 మందికూలీలు దీనికోసం ఓడపై మకాం పెట్టివున్నారు.

శ్రీ నాయుడు దశరథరామరెడ్డి,



కృష్ణాపట్నం చేరిన తొలి నార్వేనౌక "రియలునా"

ఆయన కుమారుడు కేశవరెడ్డి ఎంతో పరిశ్రమించి, ఎందరిచుట్టో ప్రదక్షిణలు చేసి, పట్టుబట్టి ఓడను ఈ రేవుకు తెప్పించారు; వారిశ్రమ వృధాకాలేదు; వారి సంకల్పం విఫలంకాలేదు.


కృష్ణాపట్నం రేవు ఉజ్జ్వలభవిష్యత్తు కోసం ఇక్కడి వ్యాపారులు, వ్యాపార సంస్థలు ఎంతో శ్రమపడుతున్నారు. సాహసించేసి, అహోరాత్రులు పనిచేస్తుంటే కావలసిన వాళ్లు కాని, రాజకీయ నాయకులుకానీ ఏమీపట్టనట్లు వ్యవహరించడం దారుణంగావుంది; సిగ్గుచేటనిపిస్తూంది. ఓడ లంగరేసి మూడువారాలు పూర్తయ్యాయి. అయినా జిల్లామంత్రికి అక్కడికి పోయిరావడానికి తీరికదొరకలేదుపాపం. ముష్టి 30 వేలతో కట్టిన ప్యూణ్ భవనాలకు రిబ్బను కత్తిరించడానికి హైదరాబాదునుంచి పనిగట్టుకొని ఈమధ్యలో రెండుసార్లు జిల్లాకు వచ్చిపోయారాయన. అయన్నసంగొని ఏమి లాభం? ముత్తుకూరే స్వగ్రామంగాకల్గిన స్థానికశాసన సభ్యుడుకూడా ఇంతవరకు అయిపులేడు.

కృష్ణాపట్నం రేవుకు తొలి ఓడ లంగరు ప్రయత్నం సఫలీకృతమైనప్పటికీ, రేవు అభివృద్ధి కృషికి ఇది అంతం కాదు; ఆరంభంకింద లెక్క. ఈ విజయాన్ని ప్రాతిపదికగా తీసుకొని జిల్లా నాయకులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కదిలిస్తేతప్ప, నిర్విప్రయత్నంచేస్తేతప్ప రేవుకు భవిష్యత్తులేదు. అసలిది ఒక రేవుగా రూపొందడానికే చేయవలసింది చాలావుంది.

కండ్లేరు ముఖద్వారంలో ఏర్పడిన ఇసుక మేటలు తొలగించవలసిన. ఓడలు ఒడ్డుకు రాలేవు; అవి వడ్డుకువస్తే సరకులు దించడం, ఎక్కించడం సులభతరమై, చవుకై రేవు మూడు ఓడలు, ఆరు పడవలుగా దినదినాభివృద్ధి చెందు

—కొరవ 9వ పేజీలో

నడిసంద్రంలో ఓడను సందర్శించిన మావిలేఖరి కథనం



ఓడనుండి ఒడ్డుకుచేర్చే పడవలోకి యూరియా బస్తాలు దించుతున్న క్రేన్

సోనియాగాంధీ అధ్యక్షురాలా? రాజీవ్ ఈపొరపాటు చేస్తాడా?

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సతీమణి శ్రీమతి సోనియాగాంధీకి కాంగ్రెస్ అధ్యక్షతా? రాజీవ్‌గాంధీ అంతపొరపాటు చేస్తారా? ఈ సమస్య కేవలం వూహాగానలహరిలో లేదు; ఆమెను అసహాయ్యన్నతపదవిలో కూర్చోబెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయికాబట్టి దీన్ని గూర్చి ప్రస్తావించవలసివస్తున్నది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌వాదులు కొందరు ఆమెను అధ్యక్షురాలిని చేయవలసిందిగా ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన రాజీవ్‌గాంధీకి ఒక విజ్ఞాపన పత్రాన్నే సమర్పించుకున్నారట. బీహారు యూత్ కాంగ్రెసీయులు కదికలు ఇంకా ఢిల్లీవరకు పోయినట్లులేదు కాని, వారూ సోనియాకు కాంగ్రెస్ అధ్యక్షత అనే ఉద్యమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ రాజకీయాలలో ఇదొక అంటుజాడ్యం; ప్రధాని అభిమానాన్ని పొందడానికి, ఆయన దృష్టిలో పడడానికి ఇక అన్నిరాష్ట్రాలవారూ బయలుదేరుతారు.

సోనియాగాంధీని కాంగ్రెస్ అధ్యక్షురాలిని చెయ్యాలనే ఆలోచన కలగడానికి కారణమేమిటో తెలియదు. అసలికి ఆమెకున్న అర్హతలేమిటో అర్థంకాదు



భారతజాతీయ కాంగ్రెస్ స్థాపకుడు తెల్లదొర హ్యూంకాంక్షే, నూరేళ్ళునిండి నూటొకటవసంవత్సరంలో అడుగుపెట్టబోతున్న ఈతరుణంలో మరొక యూరప్ దేశస్తురాలు వుండడం బాగుంటుందనే విచిత్రమైన ఆలోచన ఎవరికైనా కలిగివుంటుందా? సోనియాగాంధీని ఇప్పుడు ఇటలీదేశస్తురాలనలేము; విదేశీయురాలనలేము ఆమె భారతపౌరసత్వంపొంది, భారతీయ వేషభాషలను స్వీకరించి, భారతప్రధాని అర్ధాంగిగావుంటున్న వనిత. అందువల్ల విదేశీయురాలనే కారణంగా ఆమె అభ్యర్థిత్వాన్ని ఆక్షేపించలేము. కానిఆమెను ప్రతిపాదిస్తున్నవారిలో సోనియాను కాంగ్రెస్ అధ్యక్షురాలిని చేయాలనే చిత్తశుద్ధి వుండదు; ఆమె పేరు ప్రతిపాదించడంద్వారా రాజీవ్ మెప్పుపొంది రాజకీయంగా లాభపడాలనేది వారినిజోద్దేశ్యంగా వుంటుంది.

ఈ వైపరీత్యంతో పోల్చదగ్గది కాదు కాని, కాంగ్రెస్‌లోని ఈ విదూషకులు కీర్తిశేషుడు సంజయ్‌గాంధీని ఇట్లాగనే పెదమార్గం పట్టించింది? ఆయన్నూ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి చేయాలన్నారు;

—కొరవ 8వ పేజీలో

వి. ఆర్. హైస్కూలు - టీచర్లు, విద్యార్థులు, పాఠాలు

"ఒరే ఎగనష్ట అనరా!"

-ఇంగ్లీషు టీచరు సింగరాచారి

"ఎగనట్టు... ఎవరెస్టు"!

· విద్యార్థి పరబ్రహ్మం

చదువుసంధ్యలకు అంతిమ గమ్యస్థానం నెల్లూర్లో వెంకటగిరి రాజా కాలేజి. అన్ని స్కూళ్ళు, వీళ్ళ ప్రవాహమంతా సముద్రంలో కలిసినట్టు వి. ఆర్. కాలేజీలో కలిసిపొయ్యేవి. వి. ఆర్. కాలేజీకి రావడానికిముందు టవున్‌లో వి. ఆర్. హైస్కూల్ వుండేది. దాంట్లో పాఠాలుచెప్పే ఉపాధ్యాయులను గురించి

రామయ్యంగార్లెత్తున్నార్లో అని అనే టప్పటికి అవతలందాలో ఆక్కడా ఇక్కడా కాకట్లాడే పెద్దవంతా ఎక్కడి వాళ్ళక్కడే వెళ్ళిపాగుతునేవారు. ఇట్లాంటి వాళ్ళెక్కడున్నారిప్పుడు? 'అనేవాళ్ళు మా సీనియర్లు. మా కంతా మా ఎదుగగానే సంతాన రామయ్యంగారు వచ్చి వెనిరి మ్తన ట్లుండేది. సంతుకు పిల్లలకి భయ

లెంపకాయవేసి. "ఎగెనష్టు"- పరబ్రహ్మం "ఎవరెష్టు"-"లో ముందాకొతకా విన్న బ్రహ్మదేవుడికి పెళ్ళాం గూడ మాట్ళలేదనేవాడట. ఆ శింగ్రాచారి బి.ఎ. పరీక్షకు 8 సార్లు కట్టాడట! పాస్ కానే లేదు. పరబ్రహ్మం వ్యాపారంచేసి లక్షలు గడించాడు-ఎగనష్టు, ఎగనట్టు, ఎవరెష్టు అంటూనే!

వాళ్ళతర్వాత బైరంతవు సుబ్బారావు అసిస్టెంట్ హెడ్‌మాస్టర్ను చూస్తే భయం. అయన కోటు తెల్లధోవతి; లాయర్లు వేసుకొనే స్టిఫ్ కాలరు కట్టేటు కాళ్ళకుచెప్పులుండేవికావు. కొంతమంది టీచర్లు క్లాసులో పరకయానపడేవాళ్ళు! పాటలు; కాగితంలో విమానాలు, బాల్స్ ఎగిరేవి. కోటు వెనుకవక్కంతా సిరా కొట్టేవాళ్ళు,

అందుకో మాకు కే. కే. అని కొత్త మాష్టర్ వచ్చారు. అంతే - క్లాసులోకి

నా నెల్లూరు జ్ఞాపకాలు

❖ ప్రొఫెసర్ కె. శేషాద్రి ❖

కథల్లి చెప్పేవాళ్ళు ఈకథలు చెప్పేవాళ్ళకు కాలవ్యవధి వుండేది, దీనిని వినేవాళ్ళుగూడ ఏ మాత్రం విసుగులేకుండా వినేవాళ్ళు. మేమంతా అప్పుడు చిన్నకుంకలంగదా! అప్పుడు మాకు వయసుల అంతరం (Generation gap) అనే పదం తెలియదు. పైవాళ్ళు ఏదో చెపుతుంటే వినడమే!

"ఏం చదువులురా మీవి. మేము స్కూలులో వుండగా సంతాన రామయ్యంగారు హెడ్‌మాస్టర్; ఆయన్నుచూస్తే హడల్! పొట్టిగావున్నా ఎంత పెద్ద గడిదవంటి రౌడీగాడైనా ఎగిరెగిరి కొట్టేసేవాడు అంతటితో మిగతాక్లాసంతా గప్‌చిప్! అదిగో సంతాన

పెట్టేవానికే వుచ్చ పడుతుంది. "అయితే ఇలే చెప్పేవాడు" అనేవాళ్ళు మా సీనియర్స్.

ఆయనకు శింగ్రాచారికి పోటీ. "శింగ్రాచారి ఇంగ్లీషు గ్రామర్ చెప్పాలే, మనం వినాలె" అని వాళ్ళనేవాళ్ళు మా సీనియర్స్. కానివాళ్ళకు గ్లీషుమీదమాత్రం ఆ శింగ్రాచారి గ్రామర్‌యొక్క ప్రభావం అంతగా కనబడేదికాదు. ఆ మాట చెప్పేదానికి భయంగదా! "ఒరే ఎగనష్ట అనరా" అనేవాడట శింగ్రాచారి. వాడు "ఎగనట్టు" అనేవాడట. పరబ్రహ్మం "ఎగనష్టు" పలుకుఅంటాడు ఇంగ్లీషులో మేధావి శింగ్రాచారి, పరబ్రహ్మం తనపేరుకు సార్థకంగా "ఎగనట్టు" అని నొక్కి అనేవాడు. కోపంతో శింగ్రాచారి ఒక

Golden Opportunity

Only two flats available in our Complex. Newly built delux two bed room flats thousand Sq. feet each, beautiful attached baths spacious sitout, with lift facility in posh locality. Near R T C Bus stand at tekkemitta, Nellore, for immediate sale at reasonable rates.

Contact :

Sri Raghava enterprises,

Tekkemitta, Nellore.

Phones : 4784, or 5700

సంతాన రామయ్య

"పొట్టిగా వున్నా గాడిదంతటి వాణ్ణి ఎగిరెగిరి కొట్టేసేవాడు"

❖

బంగారయ్య

"బండి ఎక్కుతుంటే కాడి నలుగురు పట్టుకోవాలి!"

❖

దీపాల

"పద్యాన్ని రాగయుక్తంగా ఎత్తుకుంటే క్లాసు గప్‌చిప్"

❖

విశ్వనాథం

"సైన్స్ మాస్టారుగారి ముక్కుపొడి రహస్యం"

వచ్చినప్పటినుంచి ఆయన్ను మూడు చెరువులనీళ్ళు తాగించేవాడు. కోటంతా సిరా. అతనికి కళ్ళలో నీళ్ళు వచ్చేవి. ఆకాలంలో వుద్యోగం దొరకడం మహాకష్టం. కాబట్టి ఆయన ఇన్నికష్టాలను ఓర్చి ఉద్యోగం చేసేవాడనుకుంటా. ఇంట్లో పెద్దసంసారం, అందర్నీ పోషించాలె: క్లాసుకువస్తే ఈ బ్రహ్మరాక్షసుల అల్లరి! తెలుగు టీచర్ వచ్చాడంటే ఇక యమగోలం. అందులో బంగారయ్య పెద్ద దేహం: పల్లె రాయి, నామాలు, కాళ్ళకు అరవి కిడుపులు (సదుపేమం వుండవచ్చు పాపం) ఒక ఎద్దుబండిలో బంగారయ్యను పేటనుంచివచ్చేవాడు బండెక్కేటప్పుడు నలుగురు బండికాడిని పట్టి ఒత్తి పట్టాలి,

—తరువాయి 10 వ పేజీలో



ఇదిగో! క్రొత్త

ప్రెస్టేజ్

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి నెల్లూరు

పినాకిని తీరం

కాగితాలమీద పండిస్తుంది వ్యవసాయశాఖ!

10 తేదీ పొద్దున్నే ఆకాశవాణి చెప్పిన ఒకవార్త విని నవ్వొకోవలని వచ్చింది. అసలు రేడియోలో ప్రాంతీయ వార్తలంటే ప్రభుత్వ బులిటిన్లుకన్న మరేమీ వుండడంలేదు!

అది పోనీండి: నెల్లూరు జిల్లాకోసం 1985-86 ఖరీఫ్, రబీలలో కలిసి 4,70,000 టన్నుల బియ్యం; 2,41,000 టన్నుల చెరకు; 20,000 టన్నుల జొన్న; 22,500 టన్నుల సజ్జ; 30,000 టన్నుల వేరుసెనగ పండించాలని లక్ష్యంగా పెట్టుకున్నారట, దీనికోసంగా వ్యవసాయశాఖ రాత్రింబవళ్ళు కష్టపడి చెపటలు పట్టేటు పథకాలు తయారుచేస్తే దానిమీద సుదీర్ఘంగా చర్చించి భేష్‌భేష్ మాటూ హర్షామోదాలు తెలియజేయబడ్డాయట.

పాత లెక్కలతో పోలిస్తే ఈ ఫన్నీలు ఇంకేనా అనిపిస్తుంది, 1984-85 వ్యవసాయశాఖ సాధించిన "విజయాల" అంకెలలో వెంటనే దొరకలేదు. 1983-84 లో మాత్రం బియ్యం 4,30,000 టన్నులు; జొన్నలు 21,000 టన్నులు; సజ్జ 19,100 టన్నులు పండించారట. అంటే జొన్న రెండేళ్ళ అనంతరం ఒక వెయ్యి తగ్గించి మరల్చింగా ఇరవైవేల టన్నులు లక్ష్యంగా నిర్ణయించుకున్నారన్నమాట! వేరుసెనగది మరీ విచిత్రం. 1984-85 లో 37,000 టన్నులు పండితే ఈ సంవత్సర లక్ష్యం ముప్పయ్ వేల టన్నులు! చెరకు గత సంవత్సరం గానుగ ఆడింది 90 వేల టన్నులు; ఇప్పుడు మధ్య సీజన్‌లో 30 వేల టన్నులు ఆడుతామంటున్నారు! రెండూ కలిపితే లక్ష 20 వేల టన్నులు, ఆటు పాటిది 1985-86 లక్ష్యం 2 లక్షల 41 వేల టన్నులట!

కలెక్టరుగారూ! హాస్యాస్పదమైన ఈ అంకెల ఈగారడీని మీరు గమనించారా? అసలు ఈ లక్ష్యాల అంకెలకు ఆధారమేమిటి? ఈ లక్ష్యంను సాధించేదెవరు? ఈ లక్ష్యసాధనకు వ్యవసాయశాఖ కింద అయినా దోహదమిస్తున్నదా? రైతు నాపతి ఎవరిది. కష్టపడి పండిస్తే వ్యవసాయశాఖవాళ్ళు ఆ కీర్తిని తమ ఖాతాకింద జమవేసుకుంటారు! ఈ నాడు జరుగుతున్నదిదే. రైతుకు వ్యవసాయశాఖీయుడు కలికానికి కూడా కనపడడంలేదు! ప్రస్తుతం వ్యవసాయశాఖ కాగితాలమీద, పథకాలమీద, సమావేశాలమీద అక్షరరూపంలోనో, మాటలరూపంలోనో లక్షలాదిటన్నులు పండించాల్సిందే: రైతు లేకుంటే వాల లక్ష్యాలు కూడా అచిరంగా నెరవేరవలసిందే! ఇది విజం; ముమ్మాటికీ నిజం!!

దాసరి తిప్పలు

పెరుమాళ్ళుకెరుక!

పాపం వెంకటగిరి సమితి అధ్యక్షుడు అల్లం కృష్ణయ్యది రాజకీయంగా ఎంగిలి బతుకైపోయింది! కాంగ్రెస్ వాదిగా సమితి అధ్యక్షుడయ్యాడు; మధ్యలో తెలుగుదేశం కి బోర్డు తిప్పాడు; మొన్న కాంగ్రెస్ సమితి ఉపాధ్యక్షుడైన చెలికం శంకరరెడ్డి తెలుగుదేశం ఎం. ఎల్. ఎ. కు విరుద్ధంగా బలపడడాడు! ఇప్పుడు ఎం. ఎల్. ఎ. తెలుగుదేశీయుడు కాదని, అసలుసిసలు విశ్వాసమున్న తెలుగుదేశం రక్తం కాదని ప్రకటన చేస్తున్నాడు. తనకు పదవి ప్రతిష్ఠ అక్కరలేదంటోంది; ఆ ఎం. ఎ. దగ్గరికుంటే స్థాయి గౌరవాన్నయినా కాపాడవచ్చు అనుకుంటారేమో? యూటు యూటు అంటారు: వారిపదవి కవితంగా బూతుబూతుగా వుంటున్నది!

ఈ కృష్ణయ్య పంతులుగారికి తన పూర్వులో ఏదో భూముం దిగమింగుడు వ్యవహారం ఒకటున్నట్లుంది, పైగా సమితి అధ్యక్షుడుగావుండి ఒక పి.డి.ఓ. మీద పడి కొట్టడం! అతను పోలీస్ ఫిర్యాదుచేయడం; అరెస్టు తప్పించుకో దానికి కోర్టుకో తొంగిపోవడం, ఇటు

—తరువాయి 10వ పేజీలో

పొమ్మిన సుబ్రహ్మణ్యం అండ్ సన్స్

సంతపేట : : నెల్లూరు.

ఫోన్లు : అంగడి 3335 ఇల్లు 3738

మీ భవన నిర్మాణమునకు కావలసిన

ధర తక్కువ **శిల్పా సెమ్** మన్నిక ఎక్కువ

40 కేజీల బస్తా 1-కి రూ 40-00 లు మాత్రమే

శిల్పా సెమ్ కట్టుబడికి. లాదుపనికి; పూతపనికి వైట్ వాషింగుకు ఉపయోగించవచ్చును. వాడే విధానము :

కట్టుబడికి : ఒక టకారా శిల్పా సెమ్; 8 టకారాలు ఇసుక కలుపవలెను,

లాదుపనికి : ఒక టకారా శిల్పా సెమ్, 8 టకారాలు ఇసుక కలపవలెను,

పూతపనికి : ఒక టకారా శిల్పా సెమ్; 4 టకారాలు ఇసుక కలుపవలెను,

ఒక బస్తా శిల్పా సెమ్ 6 అంకణముల ఇంటికి లోపల బయట వైట్ వాషింగ్ వేయవచ్చును

గమనిక : ఒక బస్తా శిల్పా సెమ్‌తో 500 ఇటుకరాళ్ళు కట్టవచ్చును, గానుగ వేయవలసినవసరంలేదు, కాళ్ళతో తొక్కవలసినవసరంలేదు, గ్యారంటీ ఇవ్వబడును

తాలూకాల వారీగా స్టాకిస్టుషిప్‌లు ఇవ్వబడును.

OPENING SHORTLY
COLOUR
Auto Xerox
AUTO XEROX
Jonnalagaddavari Street
NELLORE-524001
Phone : 3649

సరిక్రొత్త
డిజైనులలో
ఉప్పాడ, కోట, లేపాక్షి,
చందేరి, జరీగా కాటన్
వస్త్రములు
మఫత్‌లాల్ షో రూమ్
ట్రంకురోడ్డు - నెల్లూరు

జమీన్‌రైతు

కళ్లు తెరవండి!

కృష్ణాపట్నం రేవుకు సంబంధించి శ్రీ నాయుడు దశరథరామరెడ్డి శ్రద్ధాసక్తులతో మంగళూరు కెమికల్ ఫెర్టిలైజర్స్‌వారు ఎంతో వ్యయప్రయాసలకు గురై ఎంతో పెద్ద ఓడను రప్పించి మన జిల్లా రాజకీయ నాయకుల కళ్లు తెరిపించారు. ఇప్పుడైనా వారు కళ్లు తెరవడం అవసరం. కృషి ప్రారంభించడం అవసరం. వాళ్ళు చెప్పడానికి, వని నిర్వహించడానికి ప్రత్యేకంగా ఈ సంపాదకీయం వ్రాయవలసి వస్తున్నది.

మంగళూరు ఎరువుల కంపెనీవారికి వారి ప్రతినిధిగా నాయుడు దశరథరామరెడ్డికి తమ వ్యాపార లాభం కోసం. లాభంకోసమే కృష్ణాపట్నానికి ఓడను రప్పించుకోవడం పోరపాటు. కృష్ణాపట్నం రేవు అభివృద్ధి వల్ల వారికున్న స్వార్థమైన ఆసక్తే వట్టదంతో కూడిన వీరి కృషికి కారణం.

కృష్ణాపట్నాన్ని పెద్దరేవుగా అభివృద్ధి చేయాలనేది మొట్టమొదటి సంకల్పం. అది సాధ్యంకాదని కాబోలు చేపలరేవుగా దాన్ని నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది. ఎందరో ప్రవీణులు పరిశీలించారు; బ్రిటిష్ నిపుణుల బృందంకూడా పరిశీలించింది. చేపలరేవుగానే కాక ఓడలు, పడవలు నేరుగా కృష్ణాపట్నం రేవుకు వచ్చేటట్లు ఒక పథకాన్ని తయారుచేసింది. ఆ పథకం అమలుకు సహాయాన్నికూడా వాగ్దానం చేసింది. ఈ పథకాలు గత కాలం చివరకు బుట్టదాఖలై పడివున్నాయి.

కృష్ణాపట్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించాయి. స్వర్గీయ శ్రీ ఏ. సి. మంత్రిగా వుండగా డ్రెడ్జరొకటి తెప్పించి కొంత కదిలించడంతప్ప, తర్వాత మంత్రులైనవారు పట్టించుకోనేలేదు.

ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వానికి కృష్ణాపట్నం దృష్టిలో నే వున్నట్లులేదు; వారికి కనపడేదంతా కాకినాడ. మచిలీపట్నంవంటి రేవులు. కాకినాడను పెద్దరేవుగా చేయుటకు ముఖ్యమంత్రిగారు కృషిచేస్తున్నారట. కాకినాడ మచిలీపట్నం రేవులకు ఈ సంవత్సరం నిధుల కేటాయింపు కూడా జరిగింది. కాని కృష్ణాపట్నం ఒకటుందనేది వారి ధ్యాసలో వేలేదు. జపాన్ కాబోలు మొదటిసారిగా ఎరువులతో ఓడ వస్తుందని. నాయుడుగారి సాహసానికి కారణం. రాష్ట్రప్రభుత్వ అధికార్లు కృష్ణాపట్నం అనే రేవే లేదని వ్రాయడమే కారణమన్నారు. తమ పొరపాటును అధికార్లకు గుర్తింపజేసిన తర్వాతనే ఇప్పుడు ఓడ రావడానికి అనుమతి లభించిందట కొంది.

ఈ వివరం ఎందుకు చెప్పవలసివస్తున్నదంటే పార్టీ రహితంగా మన జిల్లాలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, రాజకీయ నాయకులు గట్టిగా కృషిచేసైతేనే కృష్ణాపట్నానికి మోక్షం వుండదు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వుంది కాబట్టి కాంగ్రెస్ వాదులమందికూడా ప్రయత్నం జరిగితే సత్ఫలితం వుంటుందని మా అభిప్రాయం. కేవలం రేవుగానేకాదు; పరిపూర్ణమైన రేవుగా అభివృద్ధికి అవకాశమున్నదని ఇప్పుడు నిరూపించాలని కృష్ణాపట్నానికి రప్పించడంద్వారా మంగళూరు ఎరువుల కంపెనీవారు రుజువుచేశారు. జిల్లాలోని రాజకీయ నాయకులు చేయలేనిపనిని వారు చేయగలిగారు. ఇప్పటికైనా నాయకులు కళ్ళు తెరిస్తే, కృషికి పూనుకుంటే కృష్ణాపట్నానికేకాదు నెల్లూరుజిల్లాకే వుజ్జ్వల భవిష్యత్తు.

జమీన్‌రైతు

13-9-35 సంచికనుండి

పెన్ను అక్కుక్రింద కేసులు

పెన్ను ఎక్స్‌ప్రెస్ ... 18 ( ) నెక్షన్ క్రింద నెల్లూరు యువజన సంఘ కార్యదర్శియగు రావి అది శేషయ్య, చుండి జగన్నాథంగార్లపై నెల్లూరు హెడ్‌క్వార్టర్సు డిప్యూటీకలెక్టరు వారి కోర్టులో కేసు దాఖలు చేయబడెను. ఈనెల 9 తేది మద్దయిలు కోర్టుకు హాజరైరి. 19 తేదికి వాయిదా వేయబడినది.

తిరుపతికి రైలు

తిరుపతి కొండమీదికి రైలు వేయు టనుగూర్చి ఆలోచింపబడుచున్నది, సుమారు 78 వేలు ఖర్చు అగునని తెలియుచున్నది.

నెల్లూరు ముచ్చట్లు

మ. రెకొండ రెడ్డిగారి చిత్తగార్తె, కళ్యాణరావుగారి స్వామిగార్తె వచ్చిన సందర్భంలో (జిల్లాబోర్డు) రెండువర్గాల పరిశుభ్రతకై ... ఎన్ని

50 ఏళ్ల క్రితం ఈవారం

ప్రశ్నలు, ఎన్ని ఉప ప్రశ్నలు, పాయింట్ ఆఫ్ ఆర్డర్లు పైకిలేవాలి. వాటికిలేని మినిట్సుబుక్కు వరకు వ్రాయడం ఇదే ప్రారంభమంటారు. ఈ మీటింగు చాలా ఇంటరెస్టింగ్‌గా వుంటుంది. ఇకమీదట పైపై పడలవలసి రాలేదు. లోతుకు దిగబోతున్నారు మెంబర్లు. జమీందారులవారు బోర్డువారి బడిలో చాలా చదువుకున్నారు. పెరుగు పుస్తకం బల్లమీదకు వస్తే కంగు బయటపడతది. అప్పాయి నాయుడుగారి కాంట్రాక్టు ప్రశ్నలే చాలావరకు. వెంకటనారాయణరెడ్డిగారి ప్రశ్నలకు సమాధానం నాయుడుగారి మొగం తప్పించారు.

వెంకటగిరి పందులు

వెంకటగిరి పల్లెలలో పందుల బాధ విస్తారంగా వుంది పైర్లు నాశనం చేస్తున్నవి. చేలకి వచ్చిన పందులను కొట్టినను ఎక్కడ పందులను పట్టుకుంటారో నేరం వచ్చునని భయంతో హడలిపోతున్నారు. అధికారులు వారికి తగిన ఉపాయం చూపకపోతే పైర్లు దక్కవు పండే.

—పాకపోల రైతు.

నెల్లూర్లో టౌన్ ప్లానింగ్ వుందా?

నెల్లూరు మునిసిపాలిటీ రానురాను అవినీతిమయంగా, అధ్వాన్నంగా తయారౌతుంది. చేతులో డబ్బు గలిగిన వాళ్లు కట్టే మునిసిపాలిటీ దుర్మార్గపు కార్యాలైనా చట్టాలు, నిబంధనలు తుంగలోకి

జనవాణి

తొక్కేసైన చేసిపెడుతున్నారు; ఏ అండలేనివారికి అన్నీ అడ్డంకులే.

ఎక్కడో దర్గామిట్ట వంటి మారుమూల ప్రాంతంలో ఏ మధ్యతరగతి గృహస్తు అయినా ఇంటికి ప్రహరీ కట్టుకుంటే, మాస్టర్‌ప్లాను కతా భంగం జరిగిపోయినట్లు గోలచేసి కూలగొడతారు! కానీ ట్రంకురోడ్డులో జరిగే దుర్మార్గపు నిర్మాణాలను పట్టించుకోరు.

ట్రంకురోడ్డులో పూర్ణా హోటల్ ప్రక్కన పాత ఇంటిని పడగొట్టి, రెండంతస్తుల మేడ నిర్మిస్తున్నారు. ప్లాట్‌ఫారంవరకు వచ్చేస్తూంది కట్టడం; దానికి కొంచెం ఇవతల. ముత్తరాజగోపాలరావు వీధిలో ఇంకొక కట్టడం, ఇదీ రోడ్డుకు ఆనుకొని కడుతున్నారు, ముందు వెనుక ఇరుగుపొరుగు వదలలేదు. మండపాల వీధిలో ఇటీవలే ఒక బ్రహ్మాండమైన భవంతి కట్టారు. నగరరోడ్డును ఆక్రమించేసింది. కర్మలహోటల్ వీధిలో ఆంధ్రాబ్యాంకు భవంతి అట. అదీ అట్లనే కన్పిస్తూంది.

ట్రంకురోడ్డువంటి ప్రధాన వీధులను వెడల్పు చేయడానికి ఏ చిన్న అవకాశం వచ్చినా, వదలకుండా వాడుకోవలసిన బాధ్యత మునిసిపాలిటీపై వుంది. అటువంటి రోడ్డును ఆక్రమించి కట్టడాలు కడుతుంటే అనుమతివ్వడం ఘోరమైన నేరం. ఇటువంటి దుర్మార్గాలను నివారించడానికి పౌరసంఘాలు ఏర్పడటం అవసరం.

నెల్లూరు —ఆర్. వి ఎస్ రాజు

కోవూరు గ్రామం పెంటకుప్పలమయం

కోవూరు పేరుకే టౌను; పైగా నెల్లూరుకు కనుచూపుమేరలో, కూతవేటు దూరంలో వుంది; కానీ ఏమిలాభం? పౌరసౌకర్యాల విషయంలో మాత్రం ఎవరికి అందనంత దూరంలో, దరిద్రం వెనుకబడివుంది


కోవూరు మధ్యనుంచి నిత్యం ఎన్ని వందల వాహనాలు తిరుగుతాయో లెక్కలేదు. అయితే బస్టాండుమంచి తాలూకా పీసు వరకు వున్నరోడ్డులో ఒక్క బస్సుకు మించి తిరగలేదు. అంగళ్ళు, ఇళ్ళు రోడ్డుమీదకే పొడుచుకుని వచ్చివుంటాయి. చిరుకు వానవచ్చిరా వాలు, అడుగు బురద. ఆ రోడ్డులో నడవాలంటేనే ప్రాణాలు కొస్తుంది

టౌనులో పరిశుభ్రత అన్నది మచ్చుకకూడా కన్పించదు. ఎక్కడ చూసినా మురికిగుంటలు, పెంటకుప్పలు. వాటిని ఎత్తే దిక్కు వున్నట్లులేదు. తీవి ఫలితంగా దోమలు విజృంభించి పైరే

—కొనసా 9 వ పేజిలో

నకిలీలుచూసి మోసపోకండి
"నిర్మల" పేరుచూసే తినండి
మా నిర్మల డీలక్స్
10 పైసల పక్కపొడిని మరొకసారి రుచిచూడండి
నిర్మల నట్ పౌడర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
ట్రంకురోడ్ — నెల్లూరు-524 001
Phones-Off.. 3796, Resi. 3795, Shop: 4796

సాటిలేని విశిష్టతలు,
విస్తృతమైన శ్రేణి



ఎల్ & టి వారి ఎమ్‌సిసిబీలు, పనిచేయబడుతున్న చోట లోడ్‌కు అనుగుణంగా ఉష్ణాన్ని విడుదల చేయగల సదుపాయం గలవి.
రేటింగులు : 100ఎ నుండి 800ఎ వరకు
500వి, 50 హెచ్‌జడ్
(లేక 250వి డిసి) వద్ద
మూడు ఫ్రేమ్ సైజులలో.
బ్రేకింగ్ కెపాసిటీలు 50 కెఎ వరకు.
డిటి/డిటిహెచ్
ఎమ్‌సిసిబీలు
తయారుచేయువారు :
లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్
S 13 TL
ఏకైక స్టాకిస్టు :
రామకృష్ణయ్య ఇంజనీరింగ్ కంపెనీ
న్యూ టాకీస్ ఎదురుగా, నెల్లూరు 524 001

కోటలో కలరా- ముగ్గురు పిల్లల చావు!

కోట గిరిజన కాలనీలో కలరావ్యాధికి మూడు పసిప్రాణాలు బలైపోయాయి. ఎందువల్ల ఈ మహమ్మారి తన విష పాశం గ్రామంలో మోపిందో- ఎప్పుడు ప్రవేశించిందో తెలియదు కాని 8 తేది రాత్రికి ఇది బాగా వ్యాపించిందట. దాదాపు 25 మంది చిన్న పెద్ద వ్యాధికి గురైనారట. అప్పుడే ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు.

అప్పటికి కాని అధికారులు మేలుకోలేకపోయారు! కలెక్టరు ఈ విషయం తెలిసి, ఆఘమేఘాల మీద మందులు, మాకులు ఇప్పించి, వైద్య శాఖాధికారులను కోటకు పంపారు. డి ఎం హెచ్ ఓ డాక్టరు రామిరెడ్డిగారు కూడా వెళ్లారు.

అప్పుడు రోగులందరినీ ఆస్పత్రిలో చేర్పించారట! అందులో పరాశ ఎనిమిదేళ్ళ పాప 10 తేది ఉదయం మృతి చెందింది. మిగిలిన వారు క్షేమంగా వున్నారు. గ్రామంలో ముందు జాగ్రత్తగా వ్యాధినిరోధక చర్యలు తీసుకున్నారు.

బియ్యం కోటా పెరిగింది!

నిత్యావసర వస్తువుల పంపకం విషయంలో జాయింట్ కలెక్టర్ శ్రీ దయాకర్ చూపుతున్న శ్రద్ధాసక్తులు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది; అసలు

జిల్లా వార్తలు

రూపకల్పిస్తూంది. జిల్లా మొత్తం మీద ఏ మండలానికి, ఏపి వరకుల ఎంతెంత కేటాయించింది, ఎంతకాలం పంపకం జరిగింది, తదితర లెక్కలు ఆయన నోట్లోనే నానుతున్నాయి. అంతే, ఈ కార్యక్రమంలో ఆయన సాన్నిహిత్యమెంతో చెప్పకనే అర్థమౌతుంది కదా! ఏమూలనుంచి ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఆయనే స్వయంగా పరిష్కరిస్తున్నారు; పరిష్కరిస్తున్నారు. తప్పుచేసిన అధికారి అయినా, డీలరైనా ఆరోజుతో ఆఖరు. శిక్ష అంత కఠినంగా చురుకుగా వుంటుంది.

పైగా పంపకంలోని చాలా లొసుగులు పరిష్కరించారు. ఇదివరకు సిసిల్ సప్లయిస్ గోదాముల నుంచి పైప్రైవేటు వర్తకుల ద్వారా డీలర్లకు సరుకులిచ్చేవారట. ఇది రద్దు చేసి, నేరుగా గోదాముల నుంచే 28 మండలాలలో సరఫరా చేస్తున్నారట; దీనివల్ల ప్రభుత్వానికి నెలకు లక్ష 27 వేల రూపాయలు ఆదా అవుతుందట.

ఈ పొదుపు చర్యలతోపాటు దయాకర్‌గారు అగస్టు నుంచి బియ్యపుకోటాను వెయ్యి టన్నులు అధికం చేశారు. పీబి పంపకం ప్రస్తుతం 94 శాతం జరుగుతుందట రికార్డులు ఇది.

తెలుగుగంగ పరిహారం- ఎన్టీఆర్‌తో నువ్వుల మొర!

తెలుగుగంగ ప్రాజెక్టు మూలంగా భూములకిచ్చే నష్టపరిహారంలో రైతులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ ఎమ్మెల్యే శ్రీ నువ్వుల వెంకటరత్నం నాయుడు ఎన్టీఆర్‌కు చెప్పారు. పొలాల విలువ గుర్తించకుండా మెట్ట, మాగాణి అని రెండే రకాలుగా నిర్ణయించారని, ఇది మానేసి అధారంగా విలువ నిర్ణయించాలని కోరారు; డిపాజిట్ పట్టాలున్నవారికి కూడా పరిహారం చెల్లించాలని, భూములు కోల్పోయిన రైతు కుటుంబీకులకు ఉద్యోగాలివ్వాలని ఆయన కోరారు.

వెంకటగిరి సమితి అధ్యక్షుడి సరెండర్

ఒక నిరిడిటితో జరిగిన పంఘర్షణలో ముద్దాయిగా కేసు మోపబడినందువల్ల వెంకటగిరి సమితి అధ్యక్షుడు అల్లం కృష్ణయ్య 9 తేదీ గూడూరు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరై, బెయిల్ పొందారు. పంచాయితీ చేంబర్ అధ్యక్షుడు పల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆయన్ను తెచ్చి బెయిల్ ఇప్పించి, తర్వాత ఊరేగింపుగా, వినోదాలు చేసుకుంటూ వెళ్లారు. ఏమి ఘనకార్యం జరిగిందనో మరి!

కావలి టీచర్ అఘాయిత్యం

కావలి జి. వ. హైస్కూలు డ్రిల్ టీచరు, జోసెఫ్, తప్పతాగి స్కూలుకు వచ్చి ఒక అటెండరును నిష్కారణంగా అసభ్యకమ్మితో దానబాదాడట! అతడికి తలపై పెద్దగాయం తగిలిందట.

ఇదివరకు ఈ ప్రబుద్ధుడు నేరుగా హెడ్మాస్టరునే కత్తితో పొడుస్తానని బెదిరించాడట! తాగనిదే స్కూలుకు రాడట. అధికారులకు, పోలీసుకు ఫిర్యాదు చేసినా అతడిపై ఏచర్యా తీసుకోలేదని తెలిసింది. ఇటువంటివారిని పత్రికలకు లొంగి ఉపేక్షించడం ఇంకా పెద్ద నేరం. డి ఇ ఓ గారు వెంటనే చర్య తీసుకోవాలి.

చెన్నూరు సాహిత్యసభ

గూడూరు తాలూకా చెన్నూరులో మిత్రమండలి 7 తేది ఒక సాహిత్యసభ జరిపింది. శ్రీ ఐ. నాగరాజు అధ్యక్షించారు; కృష్ణావతార వైశిష్ట్యంపై శ్రీ కె.

—కావల 8 వ పేజీలో

స్పిన్నింగ్ మిల్లు సమ్మె

నెల్లూరు స్పిన్నింగు మిల్లు మేనేజింగ్ డైరక్టర్ శ్రీ రాజశేఖర్ పాండేను బదిలీ చేసినందుకు నిరసనగా 12 తేది ఉదయం ఇన్ని కార్మిక సంఘాలు సమ్మెకు దిగాయి. నష్టాలతో మూతపడిన మిల్లును ఆయన అభివృద్ధి చేశాడట; మిల్లు పెరిగే దాకా ఆయన్నిక్కడే కొనసాగించాలని వీరి కోరిక.

ఇంత జులుమా?

వెంకటేశ్వరపురం వీధికి చెందిన ఒక ముస్లిం యువకుడ్ని 8 తేది రాత్రి పోలీసులు ఇంట్లోనుంచి బలవంతంగా తీసుకుపోయి కాళ్లో బొక్కారట. అతను చేసిన నేరం- స్థానిక తెలుగుదేశం నాయకుడొకరికి విరోధి కావడమేనట. అంతకుమించి ఫిర్యాదూ లేదు- కేసూ లేదు.

నెల్లూరులో పోలీసు జులుంకు ఇంకా కృతి మించుతుంది కదా!

విశ్వనాథరెడ్డి సంస్మరణ

ఔత్సాహిక నాటకరంగానికి తన జీవితాన్నే కాక తనకున్నదంతా కూడా కళామతల్లి సేవకే అంకితం చేసిన ధన్యజీవి బెజ్జిగ విశ్వనాథరెడ్డికి నెల్లూరు కళాజీవులు 5 తేది ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

టౌనుహాలు రీడింగురూములో జరిగిన ఈ సభలో శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, రూపశిల్పి వి. కుమార్, కృష్ణారెడ్డి, గాదె పల్లి రామయ్య, పులిగుండ్ల రామకృష్ణయ్య, పి. శంకరయ్య, ఇస్మాయిల్ ప్రకాశ్ తదితరులు విశ్వనాథరెడ్డి కళాసేవలను సంస్మరించారు.

విశ్వనాథరెడ్డి జెయిల్ ఆఫీసరుగా వుంటూ ఉద్యోగానికి రిటైరయిన తరువాత నాటకరంగానికి జీవితాన్ని దారపోశారు, ఆంధ్రదేశమంతా పర్యటించి నాటక ప్రదర్శనలు చేశారు. అగస్టు 28 తేది, 71 ఏళ్ల వయసులో కాలధర్మం చెందారు.

నర్సుల దీక్షలు

పెద్దాస్పత్రిలో నర్సుల సంఖ్య పెంచాలని కోరుతూ, 9 తేది నుంచి ఆస్పత్రి ఎదురుగా నర్సులు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు.

రాస్తా రోకో

రాష్ట్రవ్యాప్తంగా, కారంచేడు హత్యలను నిరసిస్తూ 8 తేది జరిగిన రాస్తారోకో నెల్లూరులో మాత్రం విఫలమైంది! అసలు ఆ ప్రయత్నం కూడా ఎవరూ చేయలేదు. చిట్టగుంటలో మాత్రం రైల్ రోకో, నెల్లూర్లో హరిజన నాయకులేమయ్యారో, పదవుల వ్యామోహంలో బిజీగా వుంటున్నారేమో?

నెల్లూరు సంగతులు

వ్యాయామ యోధుని అకాల మరణం!

వెయిట్ లిఫ్టింగ్‌లో నాలుగుసార్లు రాష్ట్ర ఛాంపియన్‌గా ఎంపికైన, ప్రసిద్ధ వ్యాయామయోధుడు శ్రీ గుత్తుల రామ కోటేశ్వరరావు (42) 9 తేది ఉదయం అకాలంగా మృత్యువాత పడ్డారు. ఆర్ టి సి బస్టాండులో గూడూరు నుంచి వస్తూ బస్సు దిగాడట. గుండెపోటు వచ్చింది.

—కావల 8 వ పేజీలో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మనుబోలు

ఇదుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా ఈ క్రింది తెలిపిన నెంబర్లు గల ఖాతాలు ప్రస్తుతం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మనుబోలు వారివద్ద బంగారు నగలపై అప్పులు తీసుకొని ఇంతవరకు చెల్లించనందున 26-9-85 తేది మధ్యాహ్నం బ్యాంకు ఆవరణమునందు బహిరంగముగా వేలంద్వారా విక్రయించబడును. వేలమువలన కలుగు కష్టనష్టములకు బ్యాంకువారు బాధ్యులు కారు. ఇతర వివరములు బ్యాంకు పని వేళల్లో తెలుసుకొనగలరు.

Agl 4/312 341 457 488 507 546 564 605 618

బ్రాంచి మేనేజరు, మనుబోలు



• శ్రద్ధాంజలి •



గునుపాటి రుక్మిణమ్మ

5-9-85 తేది గురువారం ఉదయం 7-30 గంటలకు స్వర్గస్థురాలైనది. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

18-9-85 తేది బుధవారం శిలావ్రతిష్ఠ
19-9-85 తేది గురువారం ఎత్తురేవు.
కొత్తూరు గ్రామంలో స్వగృహమున జరుగును.

గునుపాటి చంద్రారెడ్డి (భర్త)
పోసింరెడ్డి రామచంద్రారెడ్డి (అల్లుడు)-ప్రమీలమ్మ కుమార్తె
గునుపాటి సౌజన్యమ్మ (కోడలు)
శరత్‌కుమార్ రెడ్డి (మనుమడు) రాధిక
శశికుమార్ రెడ్డి (మనుమడు) కల్పన
శిద్దవరపు ఉష (మనుమరాలు) రాకమ్మస్వామిరెడ్డి
మరియు ముదిమనుమలు, మనుమరాండ్రు

నెల్లూరు ముచ్చట్లు

విహారి — విదూషకుడు

వి. ఆర్. కాలేజి లెక్కల తనిఖీ!

మొన్న విద్యాశాఖ ప్రాంతీయ డైరెక్టరు శ్రీ కృష్ణమూర్తి, చీఫ్ ఆడిటర్ శ్రీ టి. వెంకటరావు వగైరాలు ఆడిటర్లు వచ్చి రామన్న బహ్యాం గదికి, రికార్డు ఉన్న మరో రెండు గదులకు సీళ్ళు వేసి, మరి రోజు నుండి 1978 మొదలు కాలేజి లెక్కలు పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

వివరాలు చెప్పేవారు లేరుకాని, అది కాగ్లు అంత అంత్యంగా త్రివ్వకం మొదలుపెట్టిన ఈ కొండలో ఎలుక కూడా దొరకదేమో! ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనా?

శాంతి సభలు

అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్రీయ సభలు 28, 29 తేదులలో నెల్లూరులో జరుగుతాయి ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షుడు శ్రీ రమేష్‌చంద్ర, పలువురు అంతర్జాతీయ ప్రముఖులు వస్తున్నారు. ఈ. పీరిలో న్యూఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ కందాడి శేషాద్రి కూడా వున్నారు.

గృహప్రవేశం



తన ఇల్లు తన ఆఫీసు తనపని తప్ప, మరో ప్రవృత్తి గాని వ్యాపంగం గాని వ్యవహారం గాని లేని గుణశీలవర్తనుడు, ఇన్‌కంటాక్సు న్యాయవాది శ్రీ కాటంరెడ్డి సుబ్బారెడ్డి దర్గామిట్ట సరస్వతీనగర్, ఎం.ఎస్. ఆర్ అవెన్యూలో నిర్మించుకున్న నూతన భవనంలో 8 తేది ప్రవేశించారు. పూజలు ప్రవేశ పదంతాడు 6 తేది బ్రాహ్మణ సంతర్పణలో మొదలుపెట్టి 8 తేది మధ్యాహ్నం పలావ్ విందువరకు గృహప్రవేశం తంతు మ దీర్ఘంగానే నిర్వర్తించారు.

మా గుంట సుబ్బరామరెడ్డి అనన్యాము అలంకరించిన ఆ ఇంటి అందచందాలు; కొత్త సౌందర్యాంశంగూర్చి వేరుగా చెప్పాలా? నూతనగృహం సుబ్బారెడ్డిగారికి సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యాలు ఒనగూర్చుగాక!

మాలకొండయ్య ప్రకటన

గూడూరువాసి తూపిలి శ్రీనివాసులు అంతర్ధానానికి సంబంధించి గతవారం మా వార్తపై న్యాయవాది శ్రీ చిట్టూరు మాలకొండయ్య అరుపేజీల జవాబు పంపారు. "నా మీద అంత మతిస్తంగా ప్రకటించారు. నా జవాబు కూడా పూర్తిగా ప్రకటిస్తారని ఆశిస్తున్నాను" అంటూ శ్రీ మాలకొండయ్య తన జవాబు ముగింపు చేశారు.

గతవారం మా వ్రాతను, మాలకొండయ్య గారి జవాబును మళ్ళీమళ్ళీ చదివాము. ఆ తర్వాత మాలకొండయ్యగారి జవాబునుగూర్చి ఒక్కమాటలో "బుజాలు తడుముకున్నట్లుగా వుంది" అనే అభిప్రాయం దృఢంగా కలుగుతున్నది.

మా వ్రాతలో మాలకొండయ్యగారికి ముఖ్యంగా అక్షేపణీయంగా వున్న అంశాలు రెండు మూడు వున్నాయి; మేము లోతుగా విచారించమన్నామట; తనను మూడుసార్లు, తత్తరపాటులను ఐదుసార్లు పోలీస్ 'ఇంటారోగేట్' చేసిందట; ఇంతకంటే లోతుగా విచారణ చేసేదేమిటి అని ఆయన ప్రశ్న. మేము అసలు వీరి దగ్గరనే లోతుగా విచారించమన్నామా? ఎందుకా అనుమానం? అనుమానితులు ఎంత పెద్దవారైనా నిర్బంధంలోకి తీసుకొని విచారించాలి అనేది తటస్థ అభిప్రాయం అని వ్రాశామట; మాలకొండయ్యగారి ఆక్షేపణల్లో ఇదొకటి. దానికి ఆయనంటాడు- "ఎంత పెద్దవారైనా అని నన్ను గురించేగదా అనడం? నన్ను నిర్బంధంలోకి తీసుకొనమని మీరు పోలీస్ పంపాదానుగా ప్రవర్తిస్తున్నారుగదా" అని ప్రశ్నలు వేస్తున్నాడు.

గతవారం మా వ్రాతంతా శ్రీనివాసులు భార్య శ్రీమతి రాంబ పోలీస్‌కు ఇచ్చిన రిపోర్టు మీద ఆధారపడింది; పత్రికలు కూడా ఆధారం అదే. దాన్ని మేము ఏకపక్షంగా కూడా ప్రకటించలేదు; మాలకొండయ్య గారినికూడా అడిగి ఆయన అభిప్రాయంకూడా పొందు పరచాము, అటువంటిదాన్ని మాలకొండయ్య- "అర్ధసత్యాలు, అసత్యాలు ప్రచురించి పత్రికాముఖాన కేసువిచారణ జరపడం (trial by News papers) భావ్యంకాదు" అనడం ఆయనమాటల్లోనే 'దురదృష్టకరం'. "ఎన్నో వివాదాల్లోకి లాగి ఇరికించ ప్రయత్నించడం సబబుకాదు" అని మాలకొండయ్య మరొకచోట ఆరోపిస్తున్నారు.

మాలకొండయ్యగారు తనకు తాను పెద్దవారిజాబితాలో చేర్చుకుంటే ఎవ్వరికీ ఆక్షేపణ లేదు కాని, ఆ పెద్దవ్యక్తికి తానేదని అపాదించుకోవడమంటే ఏమని అర్థం? తత్తరపాటులను ప్రస్తావన వచ్చేసరికి తెలవడమంటే ఏమి భావం? ఆయన ప్రకటనంతా అమిత జవాబు తర్కం, పరిమళాల క్రోకరంగా వుందికాని, తన ఆరోపిత్వాన్ని, అమాయకత్వాన్ని నిర్ద్వంద్వంగా. అనుమానాలకు అతీతంగా చాటుకునేట్లుగా లేదు.

మాకు వ్యక్తులతో సంబంధంలేదు; శ్రీనివాసులు మూడు నెలలనుంచి కనపడటంలేదు: అతను ఏమైనాడో దర్యాప్తులో తేలాలి; అతనినెవరైనా హతమార్చివుంటే అదికూడా దర్యాప్తులో తేలాలి; వింతలెవరైంది కోర్టు ఏర్పడియుండాలి! అతని తల్లిదండ్రులు భార్య పిల్లలు అతనికోసం అల్లాడిపోతున్నారు. మూడునెలలైనా పోలీస్ ఆచూకీ తీయలేకపోతున్నది కాబట్టే అంతగా వ్రాయవలసి వచ్చింది. తన సహకారిగా పని చేస్తున్నవాడు కాబట్టి శ్రీనివాసులు భార్య పోలీస్‌కు ఇచ్చిన రిపోర్టులో పేరు వుదహరించింది కాబట్టి మా వార్తలో, చర్చలో చివుకుల మాలకొండయ్య. అతని మరో సహకారుడు తత్తరపాటులం పేర్లు వుదహరించవలసి వచ్చిందికాని లేకుంటే ఆ పేర్లతో మాకు అవసరమేముంది?


ఏమైనా ఒక విందుప్రాణి కిడ్నాపింగ్ చిరిగిన వమవ్య ఇది; దీన్ని ఆచూకీ తీయలేకపోతే పోలీస్‌శాఖ బ్రతికుండి ఒకచే, చచ్చింఒకటే!!



వి. ఆర్. కాలేజి లెక్చరరు పిహెచ్. డి.

పరిశోధనకు, పిహెచ్: డి. పట్టా పొందడానికి ఏవిషయమూ అనర్హం కాదు. వి. ఆర్. కాలేజి బాటనీ లెక్చరరు శ్రీ వి వెంకటరామయ్య ముఖ్యంగా సార దీరకాయలమీద పరిశోధనచేసి సమర్పించిన సిద్ధాంతవ్యాసానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనకు పిహెచ్ డి ప్రదానం చేసింది.

వెంకటరామయ్య తిరుపతి- రిటైర్డ్ సబ్‌జడ్జి శ్రీ సి శ్రీనివాసా కుమారుడు.



నర్తకి జంట – వెంకట్రామ్, కామాక్షి

(కళ్యాణ వైభవం 9 వ పేజీ)


మార్వాడీ స్త్రీ చావు- హత్యా? ఆత్మహత్యా?

నెల్లూరు మండపాలవీధి దగ్గరలోని వేముగుంటవారి సందులో 7 తేదిరాత్రి కుంజాల (20) అనే మార్వాడియువతి

–కొరప 8 వ పేజీలో

అగ్నిప్రమాదంలో ఇద్దరు గిరిజన బాలుర చావు

ముత్తుకూరు మండలానికి చెందిన. పిడతాపోలూరు గ్రామంలో జరిగిందీ ఘోరం. మేకల పోలయ్య అనే గిరిజనుడు, పొలాల్లో గుంతె సేసుకొని కాపురముంటున్నాడట, 11 తేది పేకువన, కిరసనాయిల్ బుడ్డికీపం వార్లి, మంటలు లేచి. గుడిసె అంటుకున్నదట, అందులోవున్న మేకల చంద్రయ్య (11) మేకల చల్లయ్య(10) అనే అతని ఇద్దరు కుమారులు ఆ మంటల్లో చిక్కుకొని సజీవదహనమైపోయారు.



Rush !

Booking for Bajaj CUB scooters closes on 21st October at

Prami Auto,
G.N.T. Road,
Vedayapalem,
Nellore – 524 004.

our authorised dealer for bajaj cub

1. Booking of the above scooter which opened on 1st October, 1985, closes on 21st October, 1985.
2. Application forms will be available with the above dealer against cash payment of Rs.5/– each.
3. All applications received between 1-10-1985 and 21-10-1985 (both days inclusive) will be treated as having been received on the same date.
4. Priority numbers will be decided on a computer using Pseudo Random Number Generation Technique, or manually, depending on the number of applications
5. Priority numbers will be on a dealerwise basis
6. For the terms and conditions please read the application form carefully.


bajaj auto ltd
Value for money, for years

అమ్మకము

ట్రంకురోడ్డు నర్తకి బొడ్డుకు అతిసమీపంలో కాపువీధి మెయిన్ రోడ్‌లో అలంకార్ లాడ్జి ఎదురుగావున్న అరు షాపురూములు మొత్తం 30 అంకణముల కట్టుబడి గల్గినవి. మరియు వాని పైనున్న అన్ని సౌకర్యములు గల 30 అంకణముల కట్టుబడి యున్న భవనము, అన్నివిధములైన వ్యాపారములకు అనువైన వాతావరణము గల్గినట్టివి అమ్మకమునకు సిద్ధముగ మన్నవి కొనదలచినవారు ఈక్రింది అడ్రసులో సంప్రదించండి.

చేజర్ల చెంచురెడ్డి
గడ్డంవారి వీధి, కాపుస్ట్రీట్ నెల్లూరు.
ఫోన్ : 5013


ఆంధ్రలో కాబట్టి ఎన్టీఆర్ అందలమెక్కాడు!




చూపులు....చూపులు కలిశాయి, మనసులు రెండూ మురిశాయి: ప్రేమ మైకంతో మాట్లాడేందుకు నోరు తెరిపిన వడలేదేమో, ఎదురుగా కూర్చునే ప్రేమలేఖలు రాసుకోడానికి సిద్ధవడుతున్నారు– భాను చందర్, శోభన. 'దాగుడుమూతలు'లో నిదీ దృశ్యం.

ఆంధ్రుల రాజకీయ అజ్ఞానంపై ప్రేమనజీర్ చురక

ఆరుద్ర ఆంధ్ర సాహిత్యాన్ని అచ్చొత్తిస్తానన్న కృష్ణంరాజు!





DYANORA
CT 212 & CT 402 PL
MARK I, MARK II

డయనోర
రిమోట్ కంట్రోల్ వదుపాయంతో రంగుల టివి
అన్ని మోడల్స్‌తో
పోర్టబుల్, బ్లాక్ & వైట్ టివిలు
స్టాకు సిద్ధంగావుంది. ఈరోజేవచ్చి తీసుకోండి.
అధరైజ్‌డ్ డీలర్స్
రామకృష్ణ ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్: 3919

కమలహాసన్, సారిక ప్రణయం రచ్చ కెక్కింది!

కమలహాసన్ అంటే అమ్మాయిలు ...గా పడిచస్తారో తెలిసే ...గాన్ని ... పెళ్ళి చేసుకుంది. ఆమెకూడా ఒక ... వివిమా పచే. వివాహమైనదాదిగా ...మ ఓ కంట కనిపెడుతూవచ్చింది. ...దుం కోకిల'' చిత్రంలో కమల ... పక్కన తెలుగులో చేయబడింది ...ల్లో. తెలుగు కమల్‌తో చాలా చను... ఉంతడం గమనించిన వాణి చివా...ంతం చేసింది. దాంతో తెలుగు ... మంది తప్పుకుంది ఇటీవల ...ల్ కొన్ని హిందీచిత్రాల్లో నటిస్తు... హిందీనటి సారికకు అతగారి ...మోజు కలిగింది. దాంతో గుసగుసలు ...ంచాయి. ఇప్పుడు వాణి చెప్పిందాకా ...యి. "హిందీఫీల్డ్‌లో ఇలాంటి ...ల్లు సామాన్యమేగా'' అని వన్నె ఒడ్డుకు రానే వచ్చింది. ఇటీవల మద్రాసులో పత్రికా విలేఖరులకు సమావేశ ఏర్పాటు చేశారు కమల్ సారికను ద్వితీయ కళత్రంగా స్వీకరిస్తారా? లేక అమెకు ఏమాత్రమైనా భరణం చెల్లించి తప్పించుకుంటాడా? కమల్ ఆస్తిపాస్తులపైన కన్నువేసిన సారిక ఒకట్టావదలిపెడ్తుందా? భార్యగ్గారు అయితే మళ్ళీ పెళ్ళిచేసుకునే హక్కు మగవాడికి వుందని మన న్యాయశాస్త్రం ప్రకారం. కమల్ తండ్రి తలపండిన న్యాయవాది. అంతమాత్రాన మావాడు ఆ హిందీ స్టార్‌ను పెళ్ళిచేసుకోవలసిన అవసరంలేదు అని అయన కొందరు విలేఖరులతో చెప్పాడు. ఉన్నత కుటుంబీకులతో ఏం జరిగినా చెల్లుతుంది! హై సొసైటీ అంటే అదేగా!

మూతలు" చిత్రాన్ని నిర్మిస్తున్న పత్తి రెడ్డికూడా నెల్లూరీయుడే. షూటింగ్ పూర్తికావస్తున్న ఈ చిత్రంలో భాను చందర్, శుభలేఖ సుధాకర్, పూర్ణిమ, సుధాకర్, సూర్యప్రసాద్, శోభన, రమాప్రభ, ఏ ఆర్. వరలక్ష్మి పాత్ర ధారులు. ఆత్రేయ పాటలు ఈ చిత్రంలో ప్రత్యేకాకర్షణ అంటున్నారు.

గణేశ్‌పాత్రో దర్శకత్వంలో రామోజీరావు మరోచిత్రం

"శ్రీవారికి ప్రేమలేఖ, సుందరి-సుబ్బారావు, కాంచనగంగ, మయూరి, ప్రేమించి పెళ్ళాడు" చిత్రాల అనంతరం "ప్రతిఘటన, కార్తీకదీపం, మల్లెమొగ్గలు" చిత్రాలు నిర్మాణంలో వుండగా ఈనాడు రామోజీరావు తన ఉషాకిరణ్ మూవీస్ పతాకం "ప్రతిమ" అనే చిత్రాన్ని సెప్టెంబర్ 8 న పాటల రికార్డింగ్‌తో ప్రారంభించారు. కొత్త నటులు పాల్గొనే ఈ చిత్రానికి రచన, దర్శకత్వం : గణేశ్‌పాత్రో. సంగీతం: ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం. వికారాబాద్ ప్రాంతాలలో షూటింగ్ జరుగుతుంది.



కౌగిలి పంజరంలో చిక్కిన పరువాల అందంపలె 'పారిపోయిన ఖైదీల' చేతిలో చిక్కిపోయింది సిల్క్‌స్మిత.

పేర్లకెక్కేవి ఎన్నో... తెరకెక్కేవి కొన్నే!

ఇప్పుడు సినిమాకు ఏం టైటిల్ పెట్టాలన్న సమస్య వచ్చిపడింది నిర్మాతలకు. కొందరు పాతచిత్రాల పేర్లనే పెట్టేసుకుంటున్నారు. కొంతమంది పేర్లు నిర్ణయించకుండానే రిలీజు చేస్తున్నారు. మంకొందరేమో స్క్రిప్టు, మూలధనం లేకుండానే చిత్రాల పేర్లను రిజిస్టర్ చేయించుకుంటున్నారు. పాతిక రూపాయలు చెల్లిస్తే చాలు దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలిలో టైటిల్స్ రిజిస్టర్ చేయించుకోవచ్చు. ఆ తర్వాత సంగతి దేవుడెరుగు. వావపాకు వివి క్రియేషన్స్ అనే సంస్థ "అందగాడు - అమ్మాయి" అనే పేరును నమోదుచేసి ది. వరకొన్ని చిత్రాల పేర్లు: శ్రీలక్ష్మి ఫిలిం కంపెనీ

—తరువాయి 11 వ పేజీలో



...ధవి కళ్ళలో క్రౌర్యం. చూపుల్లో పౌరుషం, నిలబడిన తీరులో ...కుదనం చూసి పాపం నాగదేవతే తత్తర పడిపోయినట్లుంది- ...దీవాగమ్మ'లో చూద్దాం, ఎవరి పౌరుషమెంతో!

...న్నాడు కమల్. అమధ్య వాణికి ...లో శస్త్రచికిత్స జరిగింది, దాని ...మెకు మాతృమూర్తి అయ్యేయోగం ...డాక్టర్లు. "బిడ్డలు లేకపోతే ...మువ్వు నాకుదక్కావు: అంతే ...న్నాడు కమల్. హఠాత్తుగా ఇటీ... వార్త బయటపడింది, సారిక ... అని. తను తల్లికావడానికి ... కమల్ అని సారిక బహిరం... ప్రకటించిందికూడా. దాంతో కమల్ ... తుఫాను చెలరేగింది. "నీకు ...ల్లి అయ్యే యోగంలేదు నాకైనా ...య్యే యోగం లేకపోతే ఎలా?" ... కమల్ భార్యను ఓదార్చి "సారిక

మరో నెల్లూరీయుని చిత్రం

ఆనాడు స్వర్గీయ వై. వి. రావ్, స్వర్గీయ శంకరరెడ్డి లాంటి ప్రముఖులెందరో చక్కని చలన చిత్రాలను నిర్మించి తెలుగు సినిమాలకు చలన చిత్ర చరిత్రలో ఒక స్థానాన్ని కల్పించారు. ఈనాడు డైరెక్టర్లు ఎ. కోదండరామిరెడ్డి పి చంద్రశేఖరరెడ్డి. నిర్మాతలు డాక్టర్ శ్రీకర్‌రెడ్డి, ఎన్. గోపాలరెడ్డి, ఎన్, మధాకరరెడ్డి లాంటి వారెందరో వర్ధమంలో చిత్రాలు నిర్మించడానికి కృషిచేస్తున్నారు. జయలక్ష్మి అసోసియేట్స్ బానర్‌లో "దాగుడు



మహికో విత్తనాల విశిష్టతలు:

● వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. ● భౌతిక శుద్ధత. ● మొలకల ఆధిక్యత. ● శక్తివంతమైన పెరుగుదల. ● శిలీంధ్ర నాశినులు మరియు క్రిమి కీటక నాశినులతో శుద్ధి చేయబడినవి. ● నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరీక్షల తర్వాత మంజూరు చేయబడినవి.

Quality Seed mahyco® Seed

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్ పోస్టు బాక్సు నెం. 27, సర్దార్ పటేల్ రోడ్, జాల్నా-431 203.

3BROTHERS/MAD/2583

సవరణ

6-9-85 తేది జమీన్‌రైతు 9వ పేజీలోని కంగ సెంటర్ ప్రైవేట్ వారి

క్యాడీ 50 మోపెడ్

ప్రకటనలో 6 నెలలు గ్యారంటీకి బదులు 6 సంవత్సరములని పొరబాటుగా ప్రచురణ జరిగింది. గమనించ ప్రార్థన.

—మేనేజరు, జమీన్‌రైతు

అద్దెకివ్వబడును

నెల్లూరు పొదలకూరు రోడ్డు ప్రక్కన Income-tax Colony లో ఆధునాతన వసతులు గల ఇల్లు బాడుగ కు ఇవ్వబడును. సంప్రదించండి

ఫోన్ : 5653

బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది

బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషర్‌లను తగ్గించి జీర్ణశక్తి, రక్తవృద్ధి ధాతుపుష్టి బలమును కలిగించును 200 గ్రా॥ సీసా రు. 20 లు మా వద్ద ఆయుర్వేద ఔషధములు లభించును అన్ని మందుల షాపులలో దొరకును

జనార్దన ఆయుర్వేద ఫార్మసి

4/607 ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యానగర్ (వాకాడు) నెల్లూరు జిల్లా

వేలం నోటీసు

ఇందువలన యావన్మందికి తెలియ చేయుట ఏమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విద్యానగర్ (వాకాడు) నెల్లూరు జిల్లా బ్రాంచిలో ఈ క్రింద కనబరచిన అకౌంట్ నంబర్ గల బంగారు నగలపై తీసుకొన్న అప్పు రెండున్నర సంవత్సరముల మించి యున్నను చెల్లించని కారణమున నోటీసులు పంపించి యున్నది అటిపిమ్మట అప్పు మొత్తము చెల్లించని యెడల వారు బ్యాంకులో తాకట్టు యుంచిన బంగారు నగలను తేది 17-9-85 సాయంత్రం 4 గంటలకు విద్యానగరు (వాకాడు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడునని తెలియజేయడమైనది.

Agl. Loan No. 11/1278

— వేలం షరతులు —

1) వేలంలో పాల్గొనదలచినవారు ముందుగా రు 300/-లరావత్తు చెల్లించవలయును.

2) వేలము తేదీని అవసరమైన యెడల వాయిదా వేయుటకు లేదా వేలంపాట్లలో ఎవరిపేరుకైనను బ్యాంకువారికి అధికారము కలదు.

3) ఈ వేలం విషయంలో తుదినిర్ణయం బ్రాంచి మేనేజర్ వారిది. ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు వేళలలో బ్రాంచి మేనేజరు గారిని సంప్రదించవలెను.

బ్రాంచి మేనేజరు

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	40-00
ఆరునెలలకు ..	20-00

సోనియా

(మొదటిపేజీ కొరవ)

ప్రధానమంత్రిత్వానికి ఇందిరాగాంధీ తర్వాత తగినవారు ఆయనే నన్నారు: దేశానికి ఆయనే ఆశాజ్యోతి అన్నారు.... ఒక్కటేమిటి పొగడడానికి వున్న పదజాలాన్నంతా మినహాయింపు లేకుండా వుపయోగించివేశారు. ఎన్. డి తివారీ లాంటి ముఖ్యమంత్రులే సంజయ్‌కు భజనపరులయ్యారు. వీరి వల్లనే సంజయ్ గాంధీ తిరుగుబాటు వహించి, 'ఎమర్జెన్సీని' భూతంగా వించి తాము అప్రతిష్ఠపాలయ్యారు; తన తల్లిని కష్టాలపాల్జేశారు. ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షతకు సోనియాగాంధీ పేరు ప్రతిపాదిస్తున్నారంటే, సంజయ్ గాంధీని చేసిన ప్లేకేస్తారా అనే భయసందేహాలు తలంగుతున్నాయి.

దేశాన్ని తన కుటుంబ వారసత్వం పాలు చేస్తున్నదని ఇందిరాగాంధీ జీవించినంతకాలం చెడ్డపేరు వచ్చె. వ్యతిరేకత వచ్చింది. సంజయ్‌గాంధీ ప్రాభవమే ఈ అనుమానానికి అవకాశం కారణమైంది. సంజయ్ అకాలమరణానంతరం రాజీవ్‌ను రాజకీయాలలోకి దించడం మూలంగా కూడా ఆమె ఆ వ్యతిరేకతకు గురికావలసి వచ్చింది. కాని రాజీవ్‌గాంధీ అదృష్టమేమో, ఇందిరాగాంధీ ఆత్మార్పణ ఆయన ప్రధానిత్వానికి ఒక బాటనే వేసింది; మనల్లో అసంతృప్తి వ్యతిరేకతవున్నా ప్రతిపక్ష నాయకులెవరూ బహిరంగంగా విమర్శించడానికి సాహసించలేకపోయారు. తర్వాత ప్రధానిగా రాజీవ్‌గాంధీ చేపట్టిన పాలనవ్యవహారాల విధానం, సౌమ్యమైన ఆ 'వారసత్వపు' వునుకు అస్కారంలేకుండా చేసింది. ఇప్పుడు సోనియాగాంధీని కాంగ్రెస్ అధ్యక్షురాలు చేయడమంటే విరుద్ధమైన నాయకురాలుగా విఖ్యాతివడిన రాజీవ్ చెడ్డపేరు తేవడమేకాదు; ఆయన కు తిరిగి అనర్హత కల్పించినవారవుతారు. సోనియాగాంధీపేరును సూచిస్తున్న భజనపరులు ఈ సూక్ష్మాన్ని గ్రహించడం అవసరం.

పైగా పేరులో, త్యాగంలో, ఆమె కన్నా ఎంతో అనుభవం కల జీవితాంతం కాంగ్రెస్‌కు అంకితం చేసినవారెందరో వుండగా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని సోనియాగాంధీకి ఎందుకు కట్టబెట్టాలి? కాంగ్రెస్ అధ్యక్షతకు ప్రధాని అర్హుడుగి వడం అర్థంతరం; కాకూడదు. అదీ కాక, ప్రధానిత్వాన్ని - కాంగ్రెస్ అధ్యక్షతను ఒకరే నిర్వహించే సాంప్రదాయానికి ఇప్పుడైనా స్వస్తిచెప్పడం అవసరం. ప్రధానికి సోనియాగాంధీ సలహాదారుడుయితే, ఆయనకు ఆత్మీయురాలైన వ్యక్తిని కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నుకోవచ్చు; కృపలాని, టాండన్‌లవలెగాక కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోదేవ్యక్తి ప్రధానికి అనుకూలుడుగా, ఆయన్ని అనుసరించేవాడుగా వుండడం మంచిది. అంతేకాని, ప్రధానే కాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా వ్యవహరించడమో; లేక దాన్ని ఆయన కుటుంబీకి అప్పగించడమో వుచితంకాదు;

మరొక ముఖ్యమైన విషయం-రాష్ట్రపతి ఉత్తరదేశీయుడైతే, ఉపరాష్ట్రపతి దక్షిణదేశీయునికివ్వడం సాంప్రదాయం నడుస్తూ కాలంగా కొనసాగుతున్నది. అదే తరహాలో కాంగ్రెస్ అధ్యక్షకుడు ప్రధాని ఉత్తరాదివారైనప్పుడు, ప్రధానిత్వంలో ఉత్తరదేశపు కాంగ్రెస్ నాయకుడు; కాంగ్రెస్ అధ్యక్షత దక్షిణ దేశీయు కివ్వడం న్యాయం.

ప్రతి సమస్యవిషయంలో న్యాయదృష్టితో వ్యవహరిస్తున్నారని పేర్కొంది పొందుతున్న ప్రధాని రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ అధ్యక్షతవిషయంలో కూడా అవిధంగానే వ్యవహరించగలరని ఆశించవచ్చు. అంతేకాదు తనమెప్పు కోసం ఎవరెన్ని చెప్పినా సోనియాగాంధీ అభ్యర్థిత్వానికి రాజీవ్ తన అంగీకారాన్ని తెల్పకనికూడా నమ్మవచ్చు. —

పెళ్ళిళ్లు

(1 వ పేజి కొరవ)

త్రీ ఇన్ వన్!

'సింహపురి' సంపాదకుడు శ్రీ ఆకలసుబ్రహ్మణ్యం ఏదిచేసినా, ఏదిచేసినా విలక్షణంగానే వుంటుంది అతనికుమార్తె వివాహానంతర సందర్భంలో కూడా ఆ ప్రత్యేకత తప్పిపోలేదు.

8 తేది సాయంత్రం 6-30 కు అతని కుమార్తె ఇందిరకు; కోటవల్లి గూడూరు శ్రీ ఎస్. వి. రమణయ్య కుమారుడు శివనాగయ్యతో వివాహం.

ఉత్త వివాహమైతే అందరూ చేసేదే; సీదాసాదాగా వుంటుంది 'త్రీ ఇన్ వన్' అంటారే అనిదిగా శ్రీ సుబ్రహ్మణ్యం పెండ్లికి మరో రెండు సాహిత్య కార్యక్రమాలు జతచేశారు. పెండ్లికి ముందు "సాహిత్య సమారాధన మహోత్సవం". జిల్లా జడ్జి శ్రీ డి. శివసాంబమూర్తిగారు అధ్యక్షతన; ఇన్‌డైరెక్ట్ స్పీకర్ డాక్టరు మఠమూరు కోదండరామిరెడ్డిగారి చేత న్యాయ; "ఆధునిక భగవద్గీత-మానవతా హోస మహాకావ్యాని" కి అధికతర శ్రీ సద్దాని మల్లికార్జునరావు ఆవిష్కరణ; 'సాహితీకత్న' శ్రీ వి ని. సుబ్బరాయుకశెట్టి; 'ప్రేమబంధు' శ్రీ ఆయితా అనంతకృష్ణయ్య గార్లను సాహితీ రంగంలో సన్మానం జరిగింది".

రెండో కార్యక్రమం మానవతాహోస కావ్యాన్ని "జాతికి అంకితం చేసిన దివ్యమూర్తి" అనే పేరుతో శ్రీ పి. వి. ఎన్. మాధవగారికి కృతికర్త ''చేతాన్య'' అంకితమివ్వడం.

ఆ తర్వాత సుబ్రహ్మణ్యంగారి అమ్మాయి ఇందిర వివాహం, ఇందులోను మరోకార్యక్రమం - ''ప్రఖ్యాత కవిగాయకులైన శ్రీ సేనాది శ్రీ 'సూర్య నారాయణశర్మ; శ్రీమతి భాగ్యలక్ష్మి గార్లకు సూతన దంపతులచే ఋత్విగులు వేదఘోషణమధ్య పాదపూజ". శర్మగారంటే ఎవరోకాదు; ''ప్రేతాన్య'' అజ్ఞాతనామంతో కవితలు వ్రాసే ఇండియన్ బ్యాంకి మేనేజరు శ్రీ పి.వి.ఎన్. శర్మ.

ఇవండి అతుల సుబ్రహ్మణ్యం కుమార్తె వివాహమహోత్సవ విశేషాలు. ఇన్ని కార్యక్రమాల ఏర్పాటుకు, అహ్వానాల బాధ్యత, ఆయన ఓపికకు, సుబ్రహ్మణ్యంను అభినందించాలి.

నెల్లూరు సంగతులు

(4వ పేజి కొరవ)

ఆత దారిద్ర్యం కలిగిన శరీరంకూడా దాన్ని కట్టుకోలేకపోయింది, అక్కడే, ఆ కళలోనే కన్నుమూశాడు.

వ్యాయామంలో ఆయన నిపుణత అపారం; ఆటివలె నెల్లూరులో కంగను చూదరి వ్యాయామ కళాకారుడు ఒకరి నెంకొల్పారు. ఆయనకు భార్య వుంది పిల్లలు లేరు.

జిల్లావార్తలు

(4వ పేజి కొరవ)

టి. వి. రామానుజాచార్యులు ప్రసంగించారు. శ్రీ ఎస్ శ్రీనివాసులు కృష్ణుడిపై నినామాపాటలు, శ్రీ సి. వెంకటేశ్వర్లు కృష్ణాష్టకం గానంచేశారు. శ్రీ చిత్తమూరు శ్రీనివాసులు వందనాలు చెప్పారు.

(5వ పేజి కొరవ)

మరణించింది. ఆమె ఒళ్ళుకాలిన గాయాలతో చనిపోయిందట.

ఇది ఆత్మహత్యఅని పోలీసులు ఆ రోజే తేల్చి, కేసు కట్టివేసినట్లున్నారు. అయితే ఈవిషయంలో పలురకాలసందేహాలు తలెత్తుతున్నాయి; పుకార్లు వినిపిస్తున్నాయి.

మంజూర్, బాబుల్ సేఠాజి(66) అనే కదువవ్యాపారికి మూడవభార్య అట. మంచి యవ్వనంలోవున్న స్త్రీ ఆమె; అతను వృద్ధుడు. 7 తేది మధ్యాహ్నం వళ్ళంతా మంటలతో, వారి ఇంటిబాల్కనీ పైకివచ్చి పెద్దగా కేకలు పెట్టిందట అని విని చుట్టుప్రక్కలవారు రోడ్లో గుమిగూడేసరికి, ఆమెను ఇంట్లోకి తీసుకొని పోయారట.

తర్వాత, రాత్రి 10 గంటల సమయంలో పోలీసులు వచ్చారు. అప్పటికే ఆమె శవంగా మిగిలింది. ఆమె భర్త చెప్పడం 7-30 కే ప్రాణం పోయిందని; తన భార్య గ్యాస్‌స్టౌ అంటుకుని మరణించిందని పోలీసులకు చెప్పాడట.... వారి ఇంట్లో అసలు గ్యాస్ పొయ్యే లేదట. పోలీసులు అతని తో పాటు మరి వలుగురినికూడా స్టేషనుకు తీసుకొని పోయారు. అక్కడేమి జరిగిందో తెలియకకాని, తర్వాత పోలీసులు వ్రాతకంగాతో, శవంను ఒంటిపై కిరోసిన్ పోసుకుని చనిపోయిందని చెప్పారు.

ఆత్మహత్య అయితే ఏదైనా గదిలో గడిపెట్టుకుని చేసికోవాలిగాని; ఆమె ఆరుబయటకువచ్చి ఎందుకు అరిచింది? ఆత్మహత్యే అయితే అమె నువెంటనే ఆస్పత్రికి ఎందుకు తీసుకునిపోలేదు? పోలీసులు వచ్చేంతవరకు ఇంట్లోనే ఎందుకు పెట్టారు?

విజామని విచారించలేముకాని, ఆమె శీలంపై నేరాజీకి కంక పుకారు ఒక పుకారు దానికి దీనికి ఏదైనా సంబంధం వుందా?

ఈకేసు విషయంలో పోలీసుల ప్రవర్తన అన్నిటికంటే అనుమానాస్పదంగా వుంది. ఎస్ పి శ్రీ గిరీష్ కుమార్ స్వయంగా పరిశీలించి నిజమేదో తేల్చడం అవసరం.



ఇటీవల దివంగతుడైన కళాజీవి ఎం విశ్వనాథరెడ్డి

నగలకోసం

ముదుసలి హత్య!

పాత పెద్దాస్పత్రి రోడ్డులో 7 తేది రాత్రి నాళం గురవమ్మ అనే 80 ఏళ్ళ ముసలిని ఆమె ఇంట్లోనే గొంతు నులిమి చంపి, వంటిపైన వున్ననగలు పెచుకొనిపోయారట. అర్ధరాత్రి సమయంలో జరిగింది హత్య. ఇంట్లోని వారందరూ ఏదో పెళ్ళికి పోవడంతో అమె ఒంటరిగా వుండిందట. సమయం కనిపెట్టి ఎవరో ఈ దుర్మార్గం చేశారు. పది జతల గాజులు, జత కమ్మలు పెరుక్కొని పోయారట.

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	11.3 అ.
సర్వేపల్లి ,,	3.6 అ.
నెల్లూరు చెరువు	11.3 అ.

నష్టంలేదు; రిజర్వాయర్లలో నీళ్ళు లేవు ఉత్తరకార్తె వచ్చింది; ఈ సంవత్సరం గుండెత్తలవని వస్తుందా అనే ఏట్టూర్పులో వుంది రైతాంగం.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	1700-00
2608		1400-00
ఐ. ఆర్. 20		1400-00
ఐ. ఆర్. 50		1320-00


25th ANNIVERSARY

As part of Kelvinator's celebrations, a limited quantity of

Kelvinator

REFRIGERATORS are available at a very

SPECIAL DISCOUNT



Stockists :

Sainathan & Co.,

TRUNK ROAD - NELLORE

Phone 5078, 4212

* పెండ్లిండ్లు *

నెల్లూరుకే నవీనం 'వర్తక' పెండ్లి

నెల్లూరు ఆగస్టు 31 శేది జరుగబోయే పెండ్లి ఇంతగా ఆదరంతరంగా వుండబోతుందో వివరానికి ఆగస్టు 21 శేది జరిగిన ఏర్పాట్ల సమీక్షా సమావేశం చాటింది. ఇందులోని రహస్యమేమి? 'వర్తక' యజమాని శ్రీ గుండ్రా జనార్దనరెడ్డి వంశమన్న మాట. స్నేహశీలుడు, ఇష్టుడు అని చెప్పనక్కరలేదు. ఈ పెండ్లి ప్రాంగణాన్ని ఇంతగా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుకోవటం వెనుక ఎన్నో ఆశయాలు, ఆదర్శాలు, ప్రత్యేకతలు ఇమిడి వున్నాయి. ఆ విశేషాలు తెలుసుకోవాలని ఎవరికి మాత్రం వుండదు? ఆ ఆశయాలు, ఆదర్శాలు, ప్రత్యేకతలు అయినవారికి వున్నవని తెలియదు, మొత్తానికి జనార్దనరెడ్డి ఈ పెండ్లి వివాహాన్ని నెల్లూరికే నవీనం అనిపించేలా చేశాడా అనిపించింది.

అమ్మాయి కామాక్షి జనార్దనరెడ్డి ఏకైక పుత్రిక; జన్మతః కామాక్షియే భక్తరంజనులు గుండ్రాటి జనార్దనరెడ్డి రాజమ్మగార్ల ముద్దుల మనవరాలు.

అబ్బాయి వెంకట్రామ్ బుడితిపాటి వారి, వెల్లూరువాడు వారి, ఒకేఒక్కడు లేని పెద్దమనిషి శ్రీ బుడితి రామచంద్రారెడ్డి మనుమడు; జాతీయ-స్వాతంత్ర్యయోధుడు, వర్తక వంశాభిమాని మాత్రమేకాకుండా కీర్తిశేషులు శ్రీ బుడితి వెంకటకృష్ణారెడ్డి మనుమడు: ఆదరపూర్వక స్వాగతాలతో ఎదురుకోలుచేస్తూ పిలిచిన ఆహ్వాన మందహాసాన్ని.

వచ్చే జనసమ్మర్దాన్ని ముందుగానే ఊహించినట్లున్నారు- ఆవరణమంతా క్లోన్ వర్క్యూట్ రంగుల పెలివిజన్లు నెలకొల్పి కళ్యాణోత్సవం ముచ్చట్లూడుకోడానికి తీరికే ఏర్పాటుచేశారు. వీడుకోలు పలికేటప్పుడు ఎవరికి ఏ బహుమానాలు కావాలో అడిగి తెలుసుకుని ఆ బహుమానాలు అందజేయడం ఏర్పాట్లలో ఒకటి. ఇంకా ఎన్నో ఏర్పాట్లు ఇంకా ఎన్నో ఆశయాలు ఇమిడి వున్నాయి. ఇంతటి ఆదరాభిమానాలు అనుభవించడానికి ఈ ఉత్సవాలకు రాజకీయ వర్గాల్లోనే కాకుండా ఇతర రంగాలవారు కూడా ఎంతో ఆదరంతో ఆహ్వానించడానికి కారణం ఏమిటి? ఎందుకు? ఎలా? ఇవన్నీ ఆలోచించవలసిన ప్రశ్నలే. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ముందు ఈ పెండ్లి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేకతను గురించి చెప్పుకోవాలి. ఆ ప్రత్యేకత ఏమిటంటే- ఈ ప్రాంగణానికి ఒక ప్రవేశద్వారం, ఒక నిష్క్రమణ ద్వారం ఏర్పాటుచేశారు. ఎవరైనా ఈ ద్వారాలగుండా ప్రవేశించి నిష్క్రమించవలసిందే. ఈ ఏర్పాటు ఎందుకు చేశారో తెలుసుకోవాలని ఎవరికి మాత్రం వుండదు? ఆ ఏర్పాటు అయినవారికి అనిపించలేదు. ఆయన అభిమానకోటిలో అనేకమంది, నిత్యపాదసేవాపరిచయులు, తెలుగుదేశం పేయూతతో రాజకీయ పదవిసోపానాలెక్కడోయి. తొలియత్నంలోనే నెల్లూరీయుల నీరాజనాలకు గురైన యువకుడు, ఓడినా గెల్చినట్లే భ్రమింపజేస్తున్న ఎదురులేని శ్రీ కాళ్ళపాక వేంకటేశ్వర్ రెడ్డి (బుజ్జి); నెల్లూరు, శ్రీ ఎన్. శేషారెడ్డి కుమార్తె కుమారి వివాహం 1 శేది శేషమహల్‌లో వివాహం రాజకీయ వన్నెచిన్నెలతో అట్టహాసంగా జరిగింది సాధ్యమైనంత ముఖ్యమంత్రిగారే విచ్చేసి ఆశీర్వదించినట్లు; ఇవ్వడమే మాత్రమే, పుచ్చుకోవడం లేదన్నట్లు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎందరో ఎందరెందరో వచ్చారు. ఆ రోజుల్లోనూ ఇంతటి ఆదరాభిమానాలు అనవసరమా?

రమేష్‌రెడ్డి-అనూరాధ

రైల్వే కాంట్రాక్టరు శ్రీ కాళ్ళపాక వెంకటసుబ్బారెడ్డి కుమారుడు, వందమూరి అన్నగారికి అభిమాన పుత్రుడు. ఆయన అభిమానకోటిలో అనేకమంది, నిత్యపాదసేవాపరిచయులు, తెలుగుదేశం పేయూతతో రాజకీయ పదవిసోపానాలెక్కడోయి. తొలియత్నంలోనే నెల్లూరీయుల నీరాజనాలకు గురైన యువకుడు, ఓడినా గెల్చినట్లే భ్రమింపజేస్తున్న ఎదురులేని శ్రీ కాళ్ళపాక వేంకటేశ్వర్ రెడ్డి (బుజ్జి); నెల్లూరు, శ్రీ ఎన్. శేషారెడ్డి కుమార్తె కుమారి వివాహం 1 శేది శేషమహల్‌లో వివాహం రాజకీయ వన్నెచిన్నెలతో అట్టహాసంగా జరిగింది సాధ్యమైనంత ముఖ్యమంత్రిగారే విచ్చేసి ఆశీర్వదించినట్లు; ఇవ్వడమే మాత్రమే, పుచ్చుకోవడం లేదన్నట్లు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎందరో ఎందరెందరో వచ్చారు. ఆ రోజుల్లోనూ ఇంతటి ఆదరాభిమానాలు అనవసరమా?

నెల్లూరు జ్ఞాపకాలు

(11వ పేజీ తరువాయి)

లేకుంటే కిందామీదా పడుతూ ఉండక తప్పదు అన్నట్టే మరి ఏమీ లేకుండా పోయేది. ఆయన ఆ పాఠం ఎత్తుకుని మొదలెట్టగానే, క్లాసులో కూర్చున్న పిల్లలంతా ఒకటే ఆత్రుతగా వినేవారు. ఎన్ని అరువులో, ఎన్ని కాగితపు ఏరోప్లేనులో, ఎన్ని బుడ్డ వీరావోళ్లు ఇంత అచ్చురాసిన్నా గో అయ్యన తెలుగుపాఠం చెప్పేవాడు. ఆ తెలుగు పద్యాలలో శృంగార రసం వస్తేనరి, నాతంగా. బంగారయ్య ప్రాణాలు తీసి, మైథునక్రియ అనే మాట వచ్చినప్పుడు తెలుగులో ఆయన నోటనించి చెప్పించే అంతవరకూ ఒకటే గోల; "స్వామి, చెప్పు స్వామి మా అర్థం కావడంలేదు, మైథునం అంటే ఏంది?" అని సీరియస్‌గా ముఖంపెట్టుకొని అడగడం. ఆయన రతి అని గర్భాదానం అని ఎన్నో పదాలతో దొంకతిరుగుడుగా చెప్పినా వట్టువదలకుండా 'నాయళ్లు' వినిగిలోయి "నిధనల్లారా ముందాకొడుకుల్లారా మైథునం అంటే తెలియదు మీకు, ఒక్కొక్కడు పెళ్ళిచేసుకుంటే రతాలా పిల్లలు కనడానికి తయారు;' అని కోపంతో అనేవాడు, "సోమి: పిల్లలెట్లా కంటారు" అని మహా సీరియస్‌గా ఒకరి ప్రశ్న. "విధవ, ఉండ వడి" అని నావాతిట్లుతిట్టి అంకెలు విసిగి ఆ రెండు అక్షరాలు చెప్పేవాడు. వెంటనే పిల్లలు "వన్స్‌మోర్, వన్స్‌మోర్ మాకు వినబడలేదుస్వామి మళ్లీ సోమ్మి,సోమి".

పార్థసారథి అయ్యంగారైతే ఈ స్థాయి వరకు రాకుండా ముందుగానే ఆ రెండక్షరాల చెప్పేసి పాతకమంతా పోగొట్టుకునేవారు. ఆయన మనమరాలు మాంచి ధాటివేసిన పిల్లవాడు అంగుష్ఠంగా వుండేవాడు. ఇక, "గంగానంలో ఉద్దేశం" అన్నారు పార్థసారథి అయ్యంగారు. దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు గంభీరంగా ఆవిష్కరిస్తే తన మధురకంఠంతో పద్యాన్ని చదివేవాడు క్లాసంతా గప్‌చిప్.

క్లాసుమ అదుపులో పెట్టుకోవడంలో నేవం తక్కు శక్తిసామర్థ్యాలు వగ్గు. ఇక పాఠం ఎక్కడచెప్పేది? అదే లేదు. జీవితానికీ వాళ్ళకు సంబంధంలేదు గట్టిగా ఏబుగా పాస్ కావడం అదృష్టంలేకుంటే ఫెయిల్; అంతేగాని నిజమైన తెలివితేటలు పరీక్ష పడదేవి కావు.

మాకు సైన్సుమాష్టర్ విశ్వనాథంగారు. ఆయన ఏ పిల్లవాడినిగూడ పేరు పెట్టి పిలవడు. "ఒరే డాక్టర్" అనేవాడు పక్కనే. మా నాయన డాక్టరు కాబట్టి. ఇంకొకరిని "ఒరే సర్జను జనరల్" వాడితండ్రి క్లర్కు చెసేవాడు "ఒరే కరణం", "ఒరే కొంగపిట్ట కళ్లాడ" అనేవాడు. నామాలు పేరుకొని వచ్చిగా పొడుగ్గా రంగనాయకులపేట పిల్లవాడిని. ఇట్లా ప్రతివాడికి ఒక నిక్‌నేం. పిల్లలు వంతకళ్ళకు నిక్‌నేం ఇస్తారు కాని ఈశ్వరం దాన్ని రివర్స్ చేశాడు. ఆయన పాఠం పీకేవాడు. ఆ పీల్చే క్రమం చాలకహాస్యం. పీల్చాలని బుద్ధి పుట్టినప్పుడు "రానుకొండి" అని దీక్షగా చెప్పేవాడు. అంతేనప్పుడు అటు ఇటు చూస్తూ తలుపుదగ్గరకెళ్ళి ఒక క్షణంలో చిటికెకవవ్వం శబ్దం లేకుండా పీల్చేసేవాడు. ఆ ముక్కుగుద్దు ఎర్రగా అయిపోయేది. ఎవరైనా దీనిని చూసి నట్లు ఆయనకు సందేహంవస్తే చవ్వాదేవో వాడు! యమబాధడు ఏదో స్పెల్లింగ్ సరిగా లేదనో, లైను సరిగా లేదనో, నోట్ బుక్ బైండ్ చేయలేదనో ఏదో ఒకసాకు పెట్టి వీపు విమానం మోతమోగించేవాడు. అందరికీతెలుసు ఆయన పర్యాయం ఎప్పుడు పీస్తాడని కాని అందరూ తలలువంచు కొని నోట్సురాస్తున్నట్టు నటించేవారు. ఆయన ఆ కాలంలో నల్గవఫారంలో ఐదవఫారంలో చెప్పేసైన్సు ఈ కాలంలో నాల్గవతరగతిలోనే పిల్లలు నేర్చుకుంటున్నారు. ఆకాలంలో ఇంటర్మీడియెట్‌లో మహాకష్టంగానే రిత సిపిక్సు. కెమిస్ట్రి మొదలైనవి, ఇప్పుడు ఐదవఫారంలో మెట్రిక్యులేషన్‌కు ముందుగానే పిల్లలు నేర్చుకుంటున్నారు. ఎంత వెనకబడ్డ కాలమో చూడండి. కాని ఆ కాలంలో అవేవాంగొన్న లేబరేటరీలో అంతా తుకింగ్ ఏక్స్‌పెరిమెంటుగూడ సరిగా వుండేదికాదు క్లాసుగో వంతులు నేర్పిన దానికి అక్కడ లేబరేటరీకి సంబంధం లేదు. "గుడ్డెద్దు చేలో బడ్డట్టు" ఏకో చదవడం ఏదో రాయడం. తర్వాత ఉద్యోగం దొరకక అవస్థలుపడడం.... ఇదీ వరస.

—

ప్రజ్ఞామూర్తి

(11వ పేజీ తరువాయి)

సాహిత్యానికి వెలుగుబాట చూపించారు, నెల్లూరు ప్రజలు వారి సాహిత్యమూర్తికి నీరాజనాలందించారు.

వీరి 'దలీప' రూపకం కల్లాసజ్ఞులవారి హృదయాన్ని హత్తుకొన్నది; వారిచేత సంస్కృతంలో పరివర్తనం చేయించు కున్నది.

'అద్వైతం' శ్రీ సుబ్రహ్మణ్యంగారి తత్త్వనవనీతం. అదిశంకరుల స్మృతి సాహిత్యం వారి ఆధ్యాత్మిక ప్రవృత్తికి పరికాశం. 'సౌ దర్యలహరి' వారి తెలుగు నేతలో అందాలను విప్పుకొన్నది. 'శివానందలహరి' శిల్ప విన్యాసాన్ని వెలార్చింది.

షేక్‌స్పియరంటే సుబ్రహ్మణ్యంగారికి చెప్పలేని అభిమానం. 'టెంపెస్ట్' నాటకాన్ని ఒక బిగిలో మొక్కపోకుండా తెలుగులో అనువదించారు. ఇంకా ఎన్నో సాహిత్య వ్యాసాలు వ్రాశారు; ప్రకటిస్తే కొన్ని సంపుటాలు కావచ్చు. సుబ్రహ్మణ్యంగారు చిత్రమైన వ్యక్తి. ఒక పగాన కలం పట్టనేపట్టరు; పట్టితే చేపట్టింది తుదముట్టేదాకా విశ్రాంతికి తలపెట్టరు. మౌనంలో మననం; మననంలో కవనం వారు సాధించిన సిద్ధులు.

శ్రీ గుర్రం సుబ్రహ్మణ్యంగారు సాహితీసమితి సభ్యులు నెల్లూరులోని వేద సంస్కృత కళాశాల పరిపాలక వర్గాధ్యక్షులు. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు స్థాపించిన కవిత్రయ జయంతి ట్రస్ట్‌కొ పెద్దలు. విస్తారవిద్యలు, విరతాన్న దాతలు. వారి పట్టాభిషేక సందర్భ పరిషత్తులు జరగటం, వారి కమనవన్నల్లో కావ్యకలా పాలు సాగటం నెల్లూరివారికి నిత్యసత్యం.

శ్రీ గుర్రం సుబ్రహ్మణ్యంగారు ఛందస్సులో రచించినా ఛాందసంలేని చతురులు, అనువాదాలు చేసినా అభినవ లోచనులు: ప్రాచీన కవుల ప్రతిభావాలికి లోనైనా ప్రతిభాశోభితులు; న్యాయవాద వృత్తికి న్యాయం చేసినా సహజ కవిత్వానికి అన్యాయం చేయని సమదర్శనులు; లక్ష్మీకటాక్షాన్ని ఆకర్షించినా భారతి పైత వాన్ని వదిలవడచుకొన్న ప్రజ్ఞామూర్తులు; వివేకధనులైనా వినయ సంపన్నులు; యశస్వి అయినా మనస్వి; సంస్కృత పండితులైనా తెలుగు కవి.

పేర్లకెక్కేవి

(మధ్యపేజీ తరువాయి)

"మాయదారి సోగాడు", రాజ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "పక్కనోడు", భరణీచిత్రాలయ "ధనంజయుడు". మమత ఆర్ట్ పిక్చర్స్ "పెళ్ళికాని ఇల్లాలు". శ్రీ కాయి ఆర్ట్ క్రియేషన్స్ "తలంబ్రాలు", శ్రీ ఉమాశంకర్‌పిక్చర్స్ "దొంగ ఇల్లాలు", విజర్ ప్రొడక్షన్స్ "మోహినీ శపథం", వీటిలో కొన్నిచిత్రాలు తెరకెక్కనున్నాయి. మరికొన్ని పేర్లుగానే మిగిలిపోతాయి.—

రెక్టార్ వివరణ

(11వ పేజీ తరువాయి)

వచ్చాయి. ఈ డబ్బులో 3.63 వేలు మా పాలనసంగానాడి లేబరేటరీలు, రీడింగురూము, హెల్త్‌సెంటరు, వర్క్‌షాపు షెడ్ వంటి భవనాలు కట్టాం; మిగిలిన లక్ష 77 వేలతో సిబి సెంటర్ ఫర్నిచర్, లైబ్రరీ క్లాసురూముల నిర్మాణాలకు వినియోగించాం."

"ఏదైనా గల్లంతు జరిగిన్నదనుకుంటే ఇందులోనే జరగాలి. అటువంటప్పుడు 23 లక్షలు గల్లంతు అనేది అసంభవం"

"కాదు అంటున్నగా ప్రతినెల 250 రూపాయలు తీసుకుంటున్నాను అనేది వింతవార్త! నా వేతనంకాదు" కాలేజీకి మగ్గురు వైస్ ప్రిన్సిపాల్సు, ఒక ఆర్థిక సలహాదారు వున్నారు. వీరికి ఏక్కువ ఖర్చుగా ఇచ్చే జీతం తప్ప అదనంగా ఏమీ చెల్లించడంలేదు. పీవియాండిటి బాలికలు సక్రమంగా తయారౌతున్నాయి. తొందరపాటు నిర్ణయాలేమీ లేవు"

ఈ తొమ్మిదిసంవత్సరాలలో కాలేజి కోటి 36 లక్షలా 61 వేలా 393 రూపాయలు ఖర్చయ్యాయి. ఇందులో లోటు రు 31,191,39 పైగా. జీతాలు, బిల్డింగులు, అప్పుల వడ్డీలు అన్నీ ఇందులోవే; ఈ పద్దులు ఎవరు పరిశీలించినా నాపై వచ్చిన ఆరోపణలు తొలగిపోతాయి."

ఇదీ రామచంద్రారెడ్డిగారి వివరణ.

జవహర్‌లాల్ నిర్వాహకులు ఆయన నిర్వహిస్తున్న "సైన్సుపోరం"కు సంబంధించికూడా రకరకాల ఆరోపణ లున్నాయని మేము ప్రచురించిన వార్తలను, శ్రీ ఎం. సుబ్బారావు ఖండించారు.

దీని పేరు సైన్సుఫోరంకాదట. 'సైన్సు అండ్ టెక్నాలజీ ఫౌండేషన్స్' అట; ఢిల్లీ నుంచి సైన్సు ఫోరంకు ఇది కొనసాగింపు ఇందులో తాను, మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎం. మాధవరావు కలిసి పనిచేస్తున్న మాటవాస్తవమేనంటూ, తామిద్దరూ సంస్థద్వారా మహోన్నత కార్యక్రమాలు నెరవేరుస్తున్నామంటూ నాదాయన గ్రామసీమల్లోకి మాతృక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేసు వస్తున్నారట.

ఈ సంస్థ చేసేది. చెప్పులు కుట్టే వారికి శిక్షణ ఇవ్వడం, కష్టం వారికి తగ్గించడానికి పొగలేని పొయ్యిలు తయారుచేసి గ్రామల్లో పంచడం.

చర్మకారి శకుఃక్రింద వీరు ప్రతినెలా 10 మందికి శిక్షణనిస్తారట. శ్యర్థులు లేక ఇప్పుడావని చేయడంలేదట; ఇకే ఇందుకుగాను కొట్లు, పీటవంపులు, షెడ్లు ఏర్పాటుచేసుకుని వున్నారట.

1120 పొగరాని పొయ్యిలు 58 గ్రామాల్లో పంచిపెట్టాలన్నది రెండవ లక్ష్యమట; ఇప్పటివరకు 700పొయ్యిలు మిగించారట. తమ సంస్థ చాలాచక్కగా పనిచేస్తున్నా అంటారు, నిర్వాహకులిద్దరూ.

ఈ అంశాలపై ఇక వ్యాఖ్యానాలెందుకు?

పినాకినీతీరం

(3వ పేజీ తరువాయి)

వంటి వారికి ప్రభుత్వ పార్టీలో వుండవలసిన అవసరం ఎంతోవుంటుంది; ప్రభుత్వంను మెప్పించడానికి ఏవో ప్రకటనలు చేయవలసి వుంటుంది.

అందువల్ల ఈశ్వరయ్యను అపార్థం చేసుకోవడం పొరపాటు; దానికి తిప్పలు పెసుమార్లు తెలుసు.

ఓపికున్నవారికి

ఒక విజ్ఞప్తి!

ఓపికున్న రేడియో శ్రోతలకు ఒక చిన్న విజ్ఞప్తి.

రేడియో ఆన్‌చేస్తే ఒకటేసోద! దాని కిన్నికోట్లు, దీనికిన్నికోట్లు; ఆ జిల్లాకింత ఈజిల్లాకింత! అక్కడావరిశ్రమ ఇక్కడీ ప్రాజెక్టు; అక్కడన్నివేల ఇండ్లు, ఇక్కడి ఇన్నివేల ఇండ్లు; అక్కడ లక్ష్యానికిమించి సాధింపు ఇక్కడ లక్ష్యానికి అధిగమింపు.... ఒక్క రేడియో మిటి ఆ కోట్లను లెక్కపెట్టుకోవడం, జ్ఞాపకం పెట్టుకోవడం దుస్సాధ్యమైపోతున్నది. ఏదోరాజావార్తలకని రేడియో పెట్టుకుంటే ఇదీగోల!

మన రాష్ట్రబడ్జెటు సుమారు మూడు వేల కోట్లు; రోజూ ఆకాశవాణివలికే ఈ కోట్లన్నీ ఒక్కటి తప్పిపోకుండా వ్రాసిపెడితే నెలకు ఎన్నికోట్లవుతాయో, సంవత్సరానికి ఎన్ని కోట్లవుతాయో తెలిసికోవాలని తీరని అభిలాష. ఒక మాటమాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. రాష్ట్రంలోని పాతకోట్లన్నీ లెక్కవేసినా ఆకాశవాణి చెప్పేన్ని కోట్లు కావేమోననిపిస్తుంది; అయినా ఓపిక తీరిక వున్న శ్రోత ఎవరైనా కనీసం ఒక నెలపాటు రోజా లెక్క వ్రాసిపెట్టి మొత్తం ఎంతవుతుందో తెలిపితే ధన్యవాదాలు చెప్తాము.

ఆ విధంగా అనుకోవడం పొరపాటు కావచ్చు కానీ, వినంగానే నాకనిపిస్తా వుంటుంది ఈ అభివృద్ధి అంతా ఆకాశవాణి ముఖతానేనా, లేక నేలమీద జరుగుతున్నదా అని!!

పంచాంగం

భాద్రపదమాసం

సెప్టెంబరు 15 వ తేది నుండి అక్టోబరు 14 వ తేది వరకు భాద్రపద మాసం.

వినాయకచవితి

18-9-85 వ తేదీ బుధవారం

ఉత్తరకార్తె

26-9-85 వ తేదీ గురువారం రాత్రి 1-01 గంటల వరకు ఉత్తరకార్తె వుండును.

సెప్టెంబరు తిథులు

14 శని అమావాస్య రా 1-05 గం. వ.
15 ఆది భాద్రపద శుద్ధ పాడ్యమి రా 11-03 గం. వ.
16 సోమ విదియ రా 9-06 గం. వ.
17 మంగళ తదియ సా 6-33 గం. వ.
18 బుధ చవితి సా 4-15 గం. వ.
19 గురు పంచమి ప 1-42 గం. వ.
20 శుక్ర షష్ఠి ప 11-34 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

దీ నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నంబరు : 2319 ఫోన్ : 3724

16/7 10-182, శంకరాగ్రహారం, నెల్లూరు-1

ప్రకటన

ఇందుమూలముగ తెలియచేయడమేమనగా నెల్లూరు టర్నర్ కపాడిపాళెం, తెలుగువీధియందు నివశించు, ఆరణి రామమోహనరావు భార్య ఆరణి ఆదెమ్మ, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఈ బ్యాంకినందు ఆయక ముంచి రు. 10,000/-లు అప్పు కోరుచున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన తన ఆస్థి పత్రములు ఒరిజినల్ పోగొట్టుకొనినట్లు తెల్పుచూ, నకలు పత్రములు డాక్యుమెంటును. 1880/84 దాఖలు పరచియున్నారు. ఇందుకు సంబంధించి, మాపుడు అడుమానములుగాగాని, ప్రామిసరీనోటు బాకీల మూలకముగాగాని, ప్రథమ హక్కుదారులుగాగాని, లేక ఇతరవిధములుగా హక్కుదారులుగాగాని హక్కులు కలిగియున్న అభ్యంతరములున్న బ్యాంకివారికి 20-9-1985 తేది లోగా వ్రాతమూలకముగా తెలియచేయ కోరడమైనది. ఆస్తి షెడ్యూలు-

నెల్లూరు టర్నర్ కపాడిపాళెం, మున్సిపల్ వార్డు నం. 9 రు. డోరు నంబరులేని (9/254 నంబరు ప్రక్కనగలం) మిద్దె యిల్లు ఖాళీస్థలమునకు హద్దులు:

తూర్పు: ఆరణి దైవచిత్తంగారి యిల్లు. దక్షిణం: ఇంగిలేం మోషేగారి యిల్లు, పడమర: ఆరణి విజయలక్ష్మి, ఆరణి అనిల వగైరాల మిద్దె యిల్లు, ఉత్తరం: రోడ్డు.

ఈ హద్దులలోని 7 అంకణములు స్థలం యిందులోని మిద్దెయిల్లు 7 అంకణములు, పైమిద్దె 7 అంకణములు, ఈ ఇండ్లకు అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అరమరలు, అడుగుస్థలం పైకప్పు సామానులు, ఈ ఆస్థికి సంబంధించిన సకల యీజ మెంటు హక్కులున్న.

-వి. అనంతరామయ్య
అధ్యక్షులు

'ఆరోపణల్లోని సత్యమెంతో మీరే చూడండి'

కావలి జవహర్ భారతి కాలేజీలో నిధుల దుర్వినియోగంపై ఆగస్టు 30వ తేది సంచికలో ప్రచురితమైన వార్తను ఖండిస్తూ, రెక్టార్ దొడ్ల రామచంద్రారెడ్డిగారు సుదీర్ఘమైన వివరణ పంపారు. అందులోని ముఖ్యాంశాలివి–

జవహర్ భారతిలో ఆర్థికపరమైన లావాదేవీలు ఏ ఒక్కరి బాధ్యతపైన జరగవని, కరెస్పాండెంట్, మంచి, డిపార్ట్‌మెంట్ అధిపతులు, ప్రిన్సిపాల్, సిబ్బంది అందరి ప్రమేయం లేనిదే ఏ చెక్కు కూడా పాసుకాదని; లావాదేవీలలో భాగస్వాములైనవారంతరిమీద, ఈవిధానంమీద తమకు విశ్వాసముందని అన్నారు శ్రీ రామచంద్రారెడ్డి.

జవహర్ భారతికి అప్పులంతంచేరండి అధికంగాఉన్నప్పుడు, అప్పుల అవసరం లేనికన్న ఆరోపణపై వివరణ ఇస్తూ అహమ్మద్ బీబీ విజేలిక వటి లించిన 108 నెలల లెక్కలలో, 52 నెలలకు జీతాలకే కాలేజీలో డబ్బులేదని తేలిందని చెప్తున్నారాయన. తిక్కవరపు రామరెడ్డి ప్రతినిధ్యంలకాలం ఆయన అప్పులిచ్చేవారని, తర్వాత జీతభత్యాలకు తానే ఇస్తూవచ్చానని, అప్పులివ్వడానికి తనకు అధికారముందని ఆయన తెలిపారు.

రెక్టార్ రామచంద్రారెడ్డి వివరణ

జీతభత్యాలకేకాక భవన నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కూడా డబ్బుగావాలి. యు జి సి ఇచ్చే నిధులతో పాటు కాలేజీ వాటాకింద అర్పించెట్టాల్సిన మొత్తానికికూడా డబ్బు అవసరం యు జి సి విడుదలచేసేలోగా ఆ మొత్తం కూడా యాజమాన్యం భరిస్తేనే, భవనాలు నకాలంలో పూర్తవుతాయి. వీటన్నింటికీ అప్పుచేయడం తప్పనిసరి.

"భవనాలపై పెట్టిన రు. 9 74 910-70 పైసల ఖర్చు కృతిరిమన్యయమవాడు. కాని మాటి ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీమతి సరివయ్యర్. ఈ కాలంలో కట్టిన భవనాలు పరిశీలించి వీటి విలువ 16 లక్షల 89 వేలని నిర్ధారించారు. ఇక ఇది కృతిరిమన్యయమెట్లా అవుతుంది"?

"ఖాతా పుస్తకాలలో చేర్పులు, మార్పులు, కొట్టివేతలున్నాయన్నారు. తొమ్మిది సంవత్సరాల ఆడిట్‌లో ఎక్కడా ఈ ప్రస్తావన లేనేలేదు".

"అప్పుల చెల్లింపు రూపంలో రు. 18 85.716-28 పైసలు బయటకు పోయాయన్నారు. కాలేజీ కమిటీకి అప్పులు చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో మాట్లాడేవాళ్ళకు ఖాతాపుస్తకాల్లో కనిపించవు. ఇచ్చిన అప్పులు, తిరిగి చేసిన చెల్లింపులు అనే రెండువర్గాలుంటాయి. కానీ దగ్గాపు విలేఖరిలా చెల్లింపులు మాత్రమే కూడి, తీసుకున్న అప్పులు విస్మరించారు. ఈ ఆరోపణలో ఎంతసత్యముందో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు."

"కాలేజీకి ఆదాయం ట్యూషన్‌ఫీజులోని డిపాజిట్లనుంచే వస్తుంది. ఈ తొమ్మిది సంవత్సరాలకాలంలో జవహర్ భారతికి ఈవద్దుకింద. అకౌంటెంట్ పోవడం ఖర్చులు, కంటెజెన్సీలు పోను 5 లక్షల 15 వేల రూపాయలు మిగిలాయి. మరొక 30 వేల విరాళాలు

—కొనసాగింపు 12వ పేజీలో

తెలుగులో కాళిదాససాహిత్యానికి వెలుగుబాటచూపించిన

ప్రజ్ఞామూర్తి జి. వి. సుబ్రహ్మణ్యం

[1981 జనవరి 25 తేది హైదరాబాదులో సాహిత్య అకాడమీ శ్రీ గుర్రం సుబ్రహ్మణ్యంగారిని సత్కరించింది; ఆ సందర్భంగా డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం చేసిన ప్రశంసా ప్రసంగాన్ని యథాతథంగా పునరిస్తున్నాము.]

వృత్తి వేరైనా ప్రవృత్తిని సాహిత్యరంగంలో నందించుకొన్న వందితకవులు శ్రీ గుర్రం వెంకట సుబ్రహ్మణ్యంగారు. కాలాంతర కవనాన్ని కప్పుకున్నా కళాపూర్ణానకాన్ని విప్పని కవితామూర్తులు వీరు. ఈయన న్యాయవాదంలో నదీ; తత్త్వదర్శనంలో రవి; కావ్యకాసారంలో కవి.

సింహపురి సమీపంలో, సాగరతీరంలో, కృష్ణపట్నం గ్రామంలో క్రీ. శ. 1909 మే 25 తేదిన సంపన్న వైదిక కుటుంబంలో జననం. శ్రీమహాకవిఅన్నస్వామి కాల్పట్టణం. అదే కృష్ణపట్నంలో టాకురు కొందరు ఉన్నారు. వ్యర్థాలిచ్చేం చేయించుకొన్న ముకుట వృద్ధివర్ధను పొగరిందాన్ని కల్పించారు గుర్రంవారు. గుర్రం అప్పన్నశాస్త్రిగారు వక శాస్త్రంలో గొప్పపండితులేకాక హిందూ ధర్మశాస్త్రంలో హిమ పర్వతంలాంటివారు. మద్రాసు ఉన్నత న్యాయస్థానానికి హిందూ ధర్మనిర్ణయంలో హితవక్తలుగా వుండేవారు. ఆయన ఆ వంశానికే మణికిరీటం. వెంకటసుబ్బయ్యగారు సుబ్రహ్మణ్యంగారితండ్రి. ఉన్న ఊళ్లో వెలుగు



యశస్వి మనస్వి

నింపే విద్యాలయాన్ని స్థాపించి, విద్యాదానమే జీవితవ్రతంగా సాగించి అదర్శోపాధ్యాయులనిపించుకొన్నారు అతడ్రికి నలుగురు కొడుకులు. రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల్లాంటివారు. నలుగురూ నెల్లూరులో ఉన్నతవిద్యను సాధించారు. తిక్కన మెట్టిన అధారిత్రిక నగరంలో స్థిరపడిపోయారు. పెద్దవారు శ్రీ గుర్రం వెంకటసుబ్బరామయ్యగారు. వారు ఆంగ్లాంధ్రాలు; ఆంధ్రి మహాభారతాన్ని ఆంగ్లంలోని కనువదించి కవిత్రయ కవితావరిమళాన్ని పాశ్చాత్యుల కందించి హృదయతర్పణం చేసిన ఉజ్జ్వలసాహితీ గంధవాహులు.

అన్నదమ్ముల్లో మూడవవారు-భరత స్థానీయులు - వెంకటసుబ్రహ్మణ్యంగారు. అన్నగారు అన్యసీమల్లో పలయాన్ని సాధిస్తే తమ్ముడు యోగ్యమ కాపాడారు, అన్నగారు ఆంగ్ల విద్యాన్ని ఆరాధిస్తే ఈతమ్ముడు ఆంధ్రీ విద్యాన్ని ఆమోదించారు. అన్నలకంటే తీసిపోని తమ్ములనిపించుకొన్నారు ఇద్దరూ.

అన్నదమ్ముల్లో మూడోవారైన సుబ్రహ్మణ్యంగారు అన్నిరంగాల్లో మొదటివారే. నెల్లూరు వి ఆర్. కాలేజీలో ఇంటర్ పరీక్షలో ప్రథములుగా నిలిచి 1926లో టాగూరు బహుమానాన్ని గెలుచుకున్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో పట్టభద్రస్థాయిలో ప్రథమశ్రేణిలో నిలిచి 1929లో ఇలియట్ ప్రైజు - షేక్స్పియర్ కథనల సంపుటాలను బహుమతిగా అందుకొన్నారు. తూగత్రిశాస్త్రం అభిమానంతోనగావడిని క్రోమెస్టీప్రైజ్ సాధించారు. న్యాయశాస్త్రాన్ని చదివేముందు నాలుగేళ్ళు (1930-1934) ఆంధ్రి పత్రిక సహాయ సంపాదకులుగా పని చేసి సాహిత్యజగత్తులో, నవకాశీన సాహితీవేత్తలతో సన్నిహిత సంబంధాలను పెంచుకొన్నారు. విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారి విశ్వాసానేకాక, వివేక సౌకర్యాన్నికూడా పొందగలిగారు. 1934లో మద్రాసు న్యాయకళాశాలలోచేరి న్యాయ పట్టభద్రుల్లో ప్రప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ప్రభుత్వ సన్మానం పొందటమేగాకుండా, 1936లో కృష్ణస్వామి బహుమతిని గెలుచుకున్నారు. 1937 నుంచి నెల్లూరులో న్యాయవాదిగా ప్రఖ్యాతిని గడించుకోవటమేకాకుండా ప్రజాదరణను చూరగొంటున్నారు అప్పన్నశాస్త్రిగారికి గొప్ప వారసులనిపించుకొంటున్నారు.

నెల్లూరులో వేదంవారు బోధివృక్షంలా జ్ఞానభాస్కరునిలా ప్రకాశిస్తుండేవారు. వారి సాహిత్య వ్యవసాయం సుబ్రహ్మణ్యంగారిలో వివేకఫలాలను పండించింది. తెలుగు మాట కుందేలు, వెలుగురేకకుందే జనం సుబ్రహ్మణ్యంగారి కలానికి రెక్కలుగా మొలిచాయి కలంపట్టిన సుబ్రహ్మణ్యంగారు కవితావేశం.

భారతం పుట్టిన గడ్డమీద నిలిచినవీరికి వాల్మీకి రామాయణం నిత్య పారాయణం. తిక్కన తిరిగిన తెలుగుతోటలో గాలి పీల్చినా వన్నెయ మరిమీద ఓపలేని మమకారం. గీర్వాణ వాఙ్మయాన్ని పుక్కిట పట్టినా కాళిదాస కవిత్వమంటే తనివితీరని తన్మయత్వం.

శ్రీనాథుని పుట్టిన గడ్డమీద పుట్టిన నేరానికి, చిన్నారిపొన్నారి చిరుత కూటి నాటినుండి అనువాదంమీదనే అభినివేశం వీరికి. నూత్న యౌవనంలో 'అమరుక కావ్యం' అనువదించారు. పంచవింశతి ప్రాయంలో 'ఋతుసంహారం' తెలుగు చేశారు; 'మేఘదూతా'న్ని తెలుగుభాషలో మెరిపించారు; 'అభిజ్ఞానశాకుంతలాన్ని' అనువాద భ్రాంతి తొలగేటట్లు ఆవిష్కరించారు; 'రఘువంశాన్ని' కమనీయ శైలిలో రచించారు; 15 సంవత్సరాల మౌనం తర్వాత 'కుమార సంభవాన్ని' పరిణత శైలిలో ప్రవచించారు; 'మాళవికాగ్నిమిత్రాన్ని' మనమున పడి రచించారు. 'విక్రమోర్వశీయా'న్ని ముగ్ధమోహనంగా పునర్నిర్మించారు. గళంతో కాళిదాసును కీర్తించి, కలంతో తెలుగువారిని పులకించారు, తెలుగులో కాళిదాస

—కొనసాగింపు 12వ పేజీలో

మా బాబయ్య, నాన్నగారు

'రసిక్'

[ఇదే శీర్షికన స్వర్గీయ దేవులపల్లి కృష్ణశాస్త్రి వారి బాబయ్యకు, అన్నగారికి కవితారూపంలో శ్రద్ధాంజలి ఘటించారు. పరమపదించిన మా బాబయ్య గుర్రం వేంకటసుబ్బరామయ్యగారు, మా నాన్నగారు గుర్రం వేంకటసుబ్రహ్మణ్యంగారల స్మృతులు మదిలో నిలుపుకొంటూ రచించిన శ్రద్ధాంజలి ఇది.]

హిమాద్రి మేరువుల్లా జీవించి నిష్క్రమించారు మీరు
గులకరాళ్ళలా మిగిలిపోయాము మేము.

భారత రామాయణ కావ్యాల్లా ప్రకాశించారు మీరు
చొప్పదంటు కథనల్లా ఉంటున్నాము మేము.

ఆంగ్లాంధ్ర సాహిత్యాలకు ఎనలేని సేవచేశారు మీరు
ఆ రెండింటా ఓనమాలుకూడా నేర్చుకోలేకపోయాము మేము.

ఓజస్సుకు, తేజస్సుకు ప్రతీకలుగా నిలిచారు మీరు
తమస్సులో తారట్లాడుతున్నాము మేము.

చేపట్టిన వృత్తినెలా నిర్వహించాలో
నిజజీవితంద్వారా భాష్యంపలికారు మీరు
స్వార్థక్య నిర్వహణలో తడబడుతున్నాము మేము.

వాక్కున ప్రాణవ వాణీనమాతను లాలించుకున్నారు మీరు
కరము కలమూ రెండూ చిక్కుపడిపోయి విస్మటోయిన మేము.

ఓ వార్షకాశ్రమముల్లారా!
ఓ పరమదయాళుల్లారా!
అందుకోండి మా ఈ వెకవెకలను
అన్దుకోండి ఈ చేతకాని శ్రద్ధాంజలిని

బహిరంగ వేలము నోటీసు

కాంతి విజయ పాన్ బ్రోకర్స్
(P. B. L. No 18/79-80)
ప్రొ. మియాచంద్ కె. జైన్
18/861, అవాణీపేట, నెల్లూరు-1

వారివద్ద 1979 నవంబరు; 1980 జనవరి, ఏప్రెల్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్: 1981 జనవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్, జులై, ఆగస్టు, నవంబర్, డిసెంబర్, 1982 జనవరి, ఫిబ్రవరి మార్చి, జులై, సెప్టెంబర్, అక్టోబర్ నవంబర్ మరియు డిసెంబర్ నెలలలో కుదువవుంచి, నేటివరకు విడిపించుకోనివి, కాలపరిమితి దాటిన అక్షరా క్యాటలాగులో వివరించిన, కుదువ వస్తువులు 29-9-85 ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంటవరకు పైఅడ్రసునందు నాచే బహిరంగ వేలముద్వారా విక్రయించబడును.

బి. వెంకటేశ్వర్లు
జిల్లా వేలముదారు (కుదువ వస్తువు)
అన్నవార-524 331

జనరల్ నోటీసు

నెల్లూరు ప్రిం॥డి॥ము॥ కోర్టులో
O P No. 97/85

చిన్ని సుబ్బమ్మ —పిటీషనరు

పై పేర్కొనబడిన పిటిషనరు, నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట నవ్వులవీధి కాపురస్తురాలు లేట్ పోలిశెట్టి కనకమ్మగారి తాను ఏకైక కుమార్తె అనియు వదరు కనకమ్మకు నెల్లూరులోని హైదరాబాదు స్టేట్ బ్యాంకులో రావలసిన ఫిక్సెడ్ డిపాజిట్టు మొత్తం రు. 5000/-లు వదరు బ్యాంకులోని సేవింగ్సు అకౌంటులోని రు. 3000/-లు నెల్లూరు ప్రిం॥ము॥ కోర్టు O S No. 526 75 డిక్రీ దా౹౹ రు. 3661-20 కుల్లా రు. 11651-20 తాను రాబట్టుకొనుటకు వార్సు సర్టిఫికేటు ఇవ్వమని కోరినందున అక్షేపణగలవారు తేది 24-9-85 ఉ॥ 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకునేది లేని యెడల పరోక్షమున ప్రొసీడు చేయుదురని తెలుపనైనది.

—పి.వి. నాగేశ్వరరావు
పిటిషనరు అడ్వొకేటు

కోవూరు డి॥ము॥ కోర్టులో
O P No. 10 of 85

1. నాగులపాటి సుజాతమ్మ, 2 నాగులపాటి రాణి, 3. నాగులపాటి వివేకానందరెడ్డి. 2, 3 పిటిషనర్లు మైనర్లయినందున గార్డియను తల్లి 1 వపిటిషనరు నాగులపాటి సుజాతమ్మ 4. నాగులపాటి ఆదిశేషమ్మ —పిటిషనర్లు

రెస్పాండెంట్లు —లేరు

—జనరల్ నోటీసు—

పిటిషనర్లు ఈ నెంబరున లేట్ నాగులపాటి సుబ్బరామిరెడ్డికి తాము వారసులమని సక్సెషన్ సర్టిఫికేట్ ఇప్పించమని పిటిషను పెట్టినందుకు యెవరికైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదా అగు తే 4-10-85 దివగలు 10-30 గంటలకు పై కోర్టుకు హాజరై తెల్పగోరవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

—వి. వి. రమణారెడ్డి,
పిటిషనర్ల అడ్వకేటు

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా 40-00
ఆరునెలలకు 20-00

★ అభినందనలు ★

భారతదేశంలోని వైశ్యాబ్యాంకు బ్రాంచిలన్నిటిలో

1984 సంవత్సరములో వ్యవసాయ, చిన్నతరహా పరిశ్రమలు, చిన్నవ్యాపారాలు, ప్రయాణ వాహనాలు, స్వయం ఉపాధిపథకాలు తదితర ప్రాధాన్యరంగాలకు ఋణములు ఇచ్చి, వసూళ్ళలో

ది వైశ్యాబ్యాంకు లిమిటెడ్ - నెల్లూరు

అగ్రతాంబూలాన్నందుకొన్న సందర్భములో రోలింగ్‌షీల్డును నెల్లూరు బ్రాంచి మేనేజరు పి. సాంబశివరావుగారికి 15-9-85 తేది ఆదివారం సా. 6-15 లకు నెల్లూరు శ్రీ పాండురంగ అన్నదానసమాజములో జరుగు సభలో

శ్రీ వి. రాజగోపాల్, జాయింట్ జెనరల్ మేనేజరు, ది వైశ్యాబ్యాంకు గారు బహుమతి ప్రదానం చేసెదరు

నెల్లూరు వైశ్యాబ్యాంకు దేశంలోని వారి బ్రాంచిలలో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు కారకులైన

శ్రీ పి. సాంబశివరావు
నెల్లూరు బ్యాంచి మేనేజరు


శ్రీ ఎస్.వి. సత్యనారాయణ
అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్

మరియు ఇతర బ్యాంకి ఉద్యోగులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుచున్నాము.

భవదీయులు

Sole selling Agent: Phone: 3332

భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
16/608 సుబేదాతుపేటరోడ్-నెల్లూరు



Our Associate:

ప్రీమియర్ ఇంజనీరింగ్ కంపెని
16/609 సుబేదాతుపేటరోడ్, నెల్లూరు

అకుల సుబ్రహ్మణ్యం
పిహపురి ట్రేన్-నెల్లూరు

బచ్చు బ్రహ్మయ్య అండ్ కో
శ్రీరంగరాజపురం - నెల్లూరు

కె శంకరరెడ్డి
వర్మంచ్, వకీలుగారురోడ్డు-నెల్లూరు

నూతలపాటి రాధాకృష్ణయ్య
డీలర్, టాటా అయిల్ కంపెనీ
నెల్లూరు.

సౌభాగ్య ఎంటర్ ప్రైజెస్
ఫెర్టిలైజర్ డీలర్స్
S. H. పేట నెల్లూరు.

M/s. వెంకటేశ్వర ట్రేడర్స్
ఫెర్టిలైజర్ డీలర్స్
స్టోహౌస్‌పేట నెల్లూరు

M/s. కల్యాణి వైన్స్
యిందుకూరుపేట, నెల్లూరుజిల్లా

ఎ పుండరీకాక్షం
ఆడిటర్, వాసవినగర్, నెల్లూరు

భారత్ యింజినీరింగ్ కార్పొరేషన్
సుబేదాతుపేటరోడ్-నెల్లూరు

వింజా శ్రీరామమూర్తి
ఆడ్వొకేటు
శంకర అగ్రహారం, నెల్లూరు

ఎల్‌మెక్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్
కొండాయపాళెం, నెల్లూరు

M/s. కుమార్ ట్రేడింగ్ కంపెని
సుబేదారుపేట, నెల్లూరు

పి. వెంకట్రామయ్య
పౌల్ట్రీ ఫార్మర్
గుడివల్లిపాడు, నెల్లూరుజిల్లా

M/s. తొండెపు బ్రదర్సు
ట్రంకురోడ్డు, నెల్లూరు

M/s వెంకటరమణా ఎలక్ట్రికల్స్
S.H. Pet నెల్లూరు

పి. బలరామిరెడ్డి అండ్ సన్స్
లాండ్‌లార్డ్, కరూర్-నెల్లూరుజిల్లా

డి. వెంకయ్య
ల్యాండ్ లార్డు-అనికేవల్లి

బాబా ఫారం
వవలాకులతోట, నెల్లూరు

చలువాది బాలయ్య
అరటి ఆటోమొబైల్స్,
S. H, Pet నెల్లూరు.

కె. రాధాకృష్ణయ్య
ఆడిటరు, లక్ష్మిపురం-నెల్లూరు

M/s. మల్లిఖార్జున ఏజెన్సీస్
శంకర అగ్రహారం, నెల్లూరు

M/s. కాఫువేంద్ర ఫీడ్సు
గుడివల్లిపాడు, నెల్లూరుజిల్లా

టి.వి. చలమారెడ్డి
కంట్రాక్టరు, దర్గామిట్ట-నెల్లూరు

M/s. సుబ్రహ్మణ్యం
సైకిల్ స్టోరు, S. H Pet-నెల్లూరు

సి.సి. సుబ్బరాయులుశెట్టి
సెక్రెటరీ & కరస్పాండెంట్
శ్రీ వరోదయ కాలేజి కమిటి-నెల్లూరు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A.P.)